


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 152 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | గురువారం 9 అక్టోబర్ 2025 | వెల : 4/-



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326




## పోటీ చేసే అభ్యర్థులకు

# ఈసీ గైడ్ లైన్స్



- రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు
- 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలు
- త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం
- అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు

హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకుంది. మొత్తం 5 దశల్లో స్థానిక ఎన్నికలు జరగనున్నాయి. రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు, 3 దశల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలకు ఇటీవల రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రాణి కుముదిని షెడ్యూల్ విడుదల చేశారు. అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. త్వరలో ఎన్నికలు జరగనున్నందున అభ్యర్థుల అర్హతలు, నామినేషన్, డిపాజిట్ నగదు, వ్యయం పరిమితులపై తెలంగాణ ఎన్నికల సంఘం మార్గదర్శకాలు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రేషన్ డీలర్లు పోటీ చేయడానికి అవకాశం ఉంది. అయితే నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి 21 ఏళ్లు నిండిన వారిని అర్హులుగా పరిగణిస్తారు. గ్రామ సేవకులు, అంగన్వాడీ కార్యకర్తలతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎయిడెడ్ సంస్థలు, స్థానిక సంస్థల్లో పనిచేసే ఉద్యోగులు సైతం పోటీ చేయవచ్చు. పోటీ చేసే గ్రామం, స్థానిక నియోజకవర్గంలో అభ్యర్థి ఓటు హక్కు కలిగి ఉండాలి. మతసంబంధమైన సంస్థల చైర్మన్లతో పాటు సభ్యులకు స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం లేదు. సింగరేణి, ఆర్టీసీలో మేనేజింగ్ ఏజెంట్, మేనేజర్ లేదా సెక్రటరీ హోదాలో పనిచేసే వారు మినహా ఇతర ఉద్యోగులు పోటీకి అర్హులు. క్రిమినల్ కోర్టులో కొన్ని నేరాలకు శిక్ష పడిన వారు, శిక్ష విధించిన తేదీ నుంచి 5 సంవత్సరాల వరకు ఎన్నికకు అనర్హులవుతారు. పౌర హక్కుల పరిరక్షణ చట్టం-1955 పరిధిలోకి వచ్చే కేసుల్లో శిక్ష పడినవారు పోటీ చేసేందుకు అనర్హులు. పంచాయతీ, మండల, జిల్లా పరిషత్‌లలో.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఏదైనా పనికి కాంట్రాక్టు చేసుకున్నా లేదా నిర్వహణకు ఒప్పందం చేసుకున్నా (కాంట్రాక్టర్లు) స్థానిక ఎన్నికల్లో అనర్హులు అవుతారు. స్థానిక సంస్థల - మిగతా3లో

## అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ

మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు, తనకు మధ్య ఎటువంటి దురుద్దేశం లేదు

తాను ఆ మాట అనకపోయినా పత్రికల్లో వచ్చిన దాని ప్రకారం క్షమాపణలు కోరుతున్నా : మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్

తెలంగాణలో రెండు రోజులుగా ఇద్దరు మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ మధ్య నెలకొన్న అనుచిత వ్యాఖ్యల వివాదం ముగిసింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బుధవారం నాడు తన నివాసంలో ఇద్దరు మంత్రులతో సమావేశమయ్యారు. తనకు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాకు పార్టీ సంక్షేమం తప్ప మరో దురుద్దేశం లేదని పొన్నం ప్రభాకర్ అన్నారు. అయితే తాను ఆ మాట అనకపోయినా మీడియాలో వచ్చిన కథనాలతో ఆయన బాధ పడ్డారు, కనుక అందుకు అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణలు చెప్పారు. తనకు అలాంటి ఆలోచన లేదు.. ఆ ఒరవడి లో పెరగలేదని, కాంగ్రెస్ పార్టీ ఆ సంస్కృతి నేర్పలేదు అన్నారు.సామాజిక న్యాయానికి పోరాడే సందర్భంలో వ్యక్తిగత అంశాలు పక్కన ఉంచుతాం. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయంలో బలహీనవర్గాల బిడ్డగా రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో రాహుల్ గాంధీ - మిగతా3లో



## ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

- ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం
- ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి.
- గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.

## స్థానిక సంస్థల ఎన్నికలకు

# లైన్ క్లియర్


- యథావిధిగా నోటిఫికేషన్‌ను ఎన్నికల విడుదల
- ఎన్నికల నిర్వహణకు తామంతా సిద్ధంగా ఉన్నామని ఈసీకి తెలిపిన అన్ని జిల్లాల కలెక్టర్లు
- నానినేషన్ల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలి
- అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్




హైదరాబాద్

తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు దాదాపు లైన్ క్లియర్ అయినట్లే. బీసీ రిజర్వేషన్ల అంశం విచారణ సందర్భంగా గురువారం నాడు విడుదలయ్యే ఎన్నికల నోటిఫికేషన్‌ను నిలుపుదల చేస్తూ స్టే ఇవ్వాలన్న పిటిషనర్ వాదనను హైకోర్టు తోసిపుచ్చింది. దీంతో గురువారం యథావిధిగా నోటిఫికేషన్‌ను ఎన్నికల కమిషన్ విడుదల చేయనుంది. ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్ల ప్రక్రియపై చర్చించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణకు - మిగతా3లో

## 'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?



- '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి
- ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు
- ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు.
- మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట




## ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నామినేషన్ ప్రక్రియ

- పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్
- జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ..
- బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తాం
- దాదాపు 90 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కుల సర్వే జరిగిందని
- బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయి

## ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీరు...

# రసాయనశాస్త్రంలో ముగ్గురికి నోబెల్

**న్యూఢిల్లీ :** ఎడారి గాలి నుంచి స్వచ్ఛమైన నీటిని సేకరించడం, వాతావరణంలోని హానికర కర్బన ఉద్గారాలను బంధించడం వంటి అసాధారణ పనులకు వీలు కల్పించే వినూత్న ఆవిష్కరణకు ఈ ఏడాది రసాయన శాస్త్రంలో అత్యున్నత పురస్కారం లభించింది. 2025 సంవత్సరానికి గాను ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని ముగ్గురు శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జపాన్‌కు చెందిన సుసుము కిటగావా, ఆస్ట్రేలియాకు చెందిన రిచర్డ్ రాబ్సన్, అమెరికాకు చెందిన ఒమర్ ఎం. యాఘీలను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్టు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ బుధవారం ప్రకటించింది.'మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్' (ఓఈఈబ)గా పిలిచే ప్రత్యేకమైన అణు నిర్మాణాలను అభివృద్ధి చేసినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. ఈ శాస్త్రవేత్తలు లోహ అయాన్లను (మూలస్తంభాలుగా), పొడవైన కర్బన అణువులతో (సంధానకర్తలుగా) కలిపి సూక్ష్మస్థాయిలో ఖాళీలతో కూడిన స్ఫటికాలను రూపొందించారు. ఈ ఖాళీలు వాయువులు, ఇతర రసాయనాలను నిల్వ చేయడానికి లేదా రసాయనిక చర్యలు జరపడానికి గదుల్లా పనిచేస్తాయి. వీటిని ఉపయోగించి పర్యావరణంలోని విషవాయువులను నిల్వ చేయడం, నీటిలోని హానికర రసాయనాలను వేరుచేయడం, ఫార్మా వ్యర్థాలను విచ్ఛిన్నం చేయడం వంటి ఎన్నో క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు కనుగొనవచ్చు.ఈ రంగంలో 1989లో రిచర్డ్ రాబ్సన్ తొలి అడుగులు వేయగా, ఆ తర్వాత సుసుము కిటగావా, ఒమర్ యాఘీ తమ పరిశోధనలతో దీనిని మరింత ముందుకు తీసుకెళ్లారు. కిటగావా ఈ నిర్మాణాల్లోకి వాయువులు స్వేచ్ఛగా ప్రవహిస్తాయని నిరూపించగా, యాఘీ అత్యంత స్థిరమైన ఓఈఊలను సృష్టించి, వాటిని మనకు కావాల్సిన విధంగా మార్చుకునే పద్ధతిని ఆవిష్కరించారు. వీరి కృషి ఫలితంగా ఇప్పటివరకు పదివేల రకాలకు పైగా ఓఈఊలు రూపుదిద్దుకున్నాయి."మెటల్-ఆర్గానిక్ ఫ్రేమ్‌వర్క్స్ అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. మనకు అవసరమైన సరికొత్త ప్రయోజనాలతో పదార్థాలను రూపొందించుకోవడానికి ఇవి ఊహించని అవకాశాలను అందిస్తున్నాయి" అని నోబెల్ కమిటీ ఛైర్మన్ హైనర్ లింకే ఈ సందర్భంగా ప్రశంసించారు.




మా కంపెనీలో ఐదుగురు నోబెల్ గ్రహీతలున్నారన్న పిచాయ్ 2025 సంవత్సరానికి గాను భౌతికశాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ బహుమతిని గెలుచుకున్న శాస్త్రవేత్తలు జాన్ మార్టినిస్, మైఖేల్ దేవొరే, జాన్ క్లార్క్‌లను గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అభినందించారు. ఈ విజేతల్లో ఇద్దరు గూగుల్‌కు చెందిన క్వాంటం ఏఐ ల్యాబ్‌తో కలిసి పనిచేసిన వారని ఆయన గుర్తుచేసుకున్నారు. క్వాంటం మెకానిక్స్ రంగంలో వారు చేసిన అద్భుతమైన ఆవిష్కరణలకు ఈ పురస్కారం దక్కింది.ఈ సందర్భంగా సుందర్ పిచాయ్ 'ఎక్స్' వేదికగా తన సంతోషాన్ని పంచుకున్నారు. "మైఖేల్ దేవొరే, జాన్ మార్టినిస్, జాన్ క్లార్క్‌లకు నోబెల్ బహుమతి గెలుచుకున్నందుకు అభినందనలు. మైఖేల్ మా క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్ ఆఫ్ హార్డ్‌వేర్ కాగా, జాన్ మార్టినిస్ చాలా ఏళ్లు హార్డ్‌వేర్ టీమ్‌కు నాయకత్వం వహించారు" అని పిచాయ్ తన పోస్టులో పేర్కొన్నారు. 1980వ దశకంలోనే వీరు క్వాంటం మెకానిక్స్‌లో ప్రాథమిక పరిశోధనలకు పునాదులు వేశారని ఆయన ప్రశంసించారు.ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో స్థూల క్వాంటం మెకానికల్ టన్నెలింగ్, ఎనర్జీ క్వాంటైజేషన్‌ను కనుగొన్నందుకు గాను రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ ఈ ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ బహుమతిని ప్రకటించింది. 1984-85 మధ్యకాలంలో వీరు సూపర్ కండక్టర్లతో కూడిన ఒక ఎలక్ట్రానిక్ సర్క్యూట్‌పై కీలక ప్రయోగాలు చేశారు.తాను ఇటీవలే శాంటా బార్బరాలోని గూగుల్ క్వాంటం ల్యాబ్‌ను సందర్శించానని, అక్కడ జరుగుతున్న పురోగతిని చూసి ఆశ్చర్యపోయానని పిచాయ్ తెలిపారు. గూగుల్ సంస్థలో ఇప్పటివరకు ఐదుగురు నోబెల్ బహుమతి గ్రహీతలు ఉండటం గర్వంగా ఉందని, కేవలం రెండేళ్లలోనే మూడు నోబెల్ బహుమతులు తమ సంస్థతో సంబంధం ఉన్నవారికి రావడం సంతోషంగా ఉందని ఆయన అన్నారు.ప్రస్తుతం మైఖేల్ దేవొరే గూగుల్ క్వాంటం ఏఐ ల్యాబ్‌లో చీఫ్ సైంటిస్ట్‌గా పనిచేస్తుండగా, యేల్ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా కూడా ఉన్నారు. జాన్ మార్టినిస్ 2020లో గూగుల్ నుంచి వైదొలగి, 2022లో సొంతంగా క్వాంటం కంప్యూటింగ్ స్టార్టప్‌ను ప్రారంభించారు.

# ఎన్డీఏకు అనుకూలంగా పరిస్థితులు

**పాట్నా :** బిహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వచ్చేసింది. రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించాలని ఎన్నికల సంఘం నిర్ణయించింది. ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తీసుకొచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ పాలసీలు, కుల ఓటు బ్యాంకులు, తటస్థ ఓటర్ల ప్రవృత్తి ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషిస్తాయి. గత సర్వేల్లో మహాఘట్‌బంధన్‌కు విజయావకాశం ఉన్నట్లు ఒపీనియన్ పోల్స్ వచ్చినా.. ఇటీవలి మార్పులు ఎన్‌డీఏకు అనుకూలంగా మారుతున్నాయి.బిహార్‌లో నవంబర్ 6న మొదటి దశలో 18 జిల్లాల్లోని 108 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఇందులో ఉత్తర, మధ్య, పశ్చిమ, దక్షిణ బిహార్‌లోని కొన్ని ముఖ్య నియోజకవర్గాలు చేరుతాయి. దర్భంగా, ఆరా, బిహార్‌షరీఫ్, నలంద, బక్సర్, చాప్రా, పట్నా వంటి ప్రాంతాలు ఇక్కడ భాగస్వామి. ఈ జిల్లాలు బీజేపీ, జేడీయూ కలిసి బలమైన పట్టు కలిగిన ప్రదేశాలుగా పరిగణించబడతాయి. రెండో దశలో, నవంబర్ 11న 20 జిల్లాల్లోని 120 స్థానాలకు ఓటింగ్ జరుగుతుంది. రక్సాల్, సుపౌల్, కటిహార్, కిషన్‌గంజ్, పూర్ణియా వంటి సరిహద్దు జిల్లాలు ఇక్కడ ప్రధానంగా ఉంటాయి, ఇవి ముస్లిం జనాభా ఆధిక్యత కలిగిన ప్రాంతాలు. మొత్తంగా రెండు విడతల్లో 7.42 కోట్ల మంది ఓటర్లు ఈ ఎన్నికల్లో పాల్గొంటారు. ఈ విభజన ప్రథమ దశలో ఎన్‌డీఏకు అనుకూలంగా, రెండో దశలో మహాఘట్‌బంధన్‌కు అవకాశాలు కల్పిస్తుందని విశ్లేషకులు అంచనా.బిహార్‌లో రెండు కూటములు ప్రధానంగా ఉన్నాయి. ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్‌డీఏ (బీజేపీ?జేడీయూ), ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ (ఆర్‌జేడీ?కాంగ్రెస్). ఈ కూటముల మధ్యే ప్రధాన పోటీ ఉంటుందని అంచనా. ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక, సీటు పంపిణీలో చర్చలు జోరుగా సాగుతున్నాయి. ఈ కసరత్తు కూటముల మధ్య సమతుల్యతను పరీక్షిస్తుంది. ఎల్‌జేపీ విభజన, ఈ ప్రక్రియను మరింత సంక్లిష్టం చేస్తున్నాయి. ఫలితంగా, చిన్న పార్టీలు ఓట్లను చీల్చే అవకాశం పెరిగింది.ప్రీ పోల్ సర్వేలు ఎన్‌డీఏ, మహాఘట్‌బంధన్ మధ్య సమాన పోటీని సూచించాయి, అయితే మహాఘట్‌బంధన్‌కు స్వల్ప ఆధిక్యం (52%) ఎన్డీఏకు (38%) ఉందని ఒపీనియన్ పోల్స్ చెప్పాయి. కానీ సెప్టెంబర్ నుంచి పరిస్థితి మారింది. నీతీష్ కుమార్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ముఖ్యంగా



డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) వ్యవస్థ, ఓటర్ల మనసులను ఆకర్షించాయి. మహిళల ఖాతాల్లో ఆగస్టు?సెప్టెంబర్‌లో బదిలీలు సమయానికి చేయబడటం, యువతకు రూ.10 వేల సహాయ పథకం ప్రారంభం వంటివి ఈ మార్పుకు మూలం. నీతీష్‌కు రాష్ట్రవ్యాప్తంగా భావోద్వేగ సానుభూతి ఉండటం వల్ల, కూటమి మార్పులు జరిగినా ఆయన ప్రభావం కొనసాగుతోంది. ఇది ఎన్‌డీఏకు మొత్తం బలాన్ని పెంచుతూ, పోటీని ఒక్కసారిగా మలుపు తిప్పుతోంది.బిహార్ ఎన్నికలు కుల ఆధారిత ఓటు బ్యాంకుల చుట్టూ తిరుగుతాయి. మహాఘట్‌బంధన్‌కు ముస్లిం సమాజం (17%), యాదవులు (14%) ప్రధాన మద్దతు. అయితే చదువుకున్న యువ యాదవులు స్వల్పంగా ఎన్‌డీఏ వైపు మొగ్గు చూపవచ్చు. ఎన్‌డీఏ వైపు అగ్రవర్ణాలు, ఓబీసీలు బలంగా ఉంటారు. దళితులు (20%)లో మూసహర్ కమ్యూనిటీ (5%)కు హిందుస్తాన్ అవామీ మోర్చా, ఆర్‌జేడీ, ఎల్‌జేపీ (ఇది రెండు భాగాలుగా విభజించబడి, ఒకటి కాంగ్రెస్‌తో, మరొకటి బీజేపీతో) మద్దతు ఉంది. చమార్ సమాజం మహాఘట్‌బంధన్‌కు సానుకూలం. ఈ స్పష్టమైన విభజనల మధ్య తటస్థ ఓటర్లు, చిన్న పార్టీల ప్రభావం కీలకం. జన్ సురాజ్ పార్టీ (ప్రశాంత్ కిశోర్) మద్దతు 10% నుంచి 6%కి తగ్గడం, ఎన్‌డీఏకు అనుకూలం. ఆప్ అన్ని స్థానాల్లో పోటీ ప్రకటించడం వల్ల ఓట్లు చీలే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక ఓట్లు విభజించబడితే, జేడీయూ?బీజేపీ కలిసి మెజారిటీ సాధించవచ్చు.ఇక ఇప్పటి వరకు మోదీ రంగంలోకి దిగలేదు. ఆయన కూడా బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ తరఫున నాలుగైదు సభలు నిర్వహించే అవకాశం ఉంది. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం చాలా రాష్ట్రాల్లో బీజేపీకి అనుకూలంగా మారింది. ఈ నేపథ్యంలో బిహార్ ఎన్నికల్లో కూడా అదే నినాదంతో ముందుకు సాగే అవకాశం ఉంది. ఇప్పటికే వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ నేపథ్యంలో మోదీ వచ్చిన తర్వాత పరిస్థితులు మరింత మారుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో 67 స్థానాలు 3 వేల ఓట్ల మెజారిటీతోనే నిర్ణయించబడ్డాయి, ఇది ఈసారి కూడా హోరాహోరీ పోటీ సూచిస్తోంది. తటస్థ ఓటర్లు తగ్గుతున్న నేపథ్యంలో, పథకాలు, నాయకుల ఇమేజ్ ఫలితాలను ప్రభావితం చేస్తాయి. మొత్తంగా, ఎన్‌డీఏకు స్వల్ప ఆధిక్యం కనిపిస్తున్నా, మహాఘట్‌బంధన్ సరిహద్దు ప్రాంతాల్లో బలపడితే సస్పెన్స్ కొనసాగుతుంది. ఈ ఎన్నికలు బిహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయాన్ని రాస్తాయని అంచనా.

# భారత్‌కు 135 మందితో వచ్చిన బ్రిటిష్ ప్రధాని స్టార్మర్

**ఇంటర్నెట్ డెస్క్:** బ్రిటిష్ ప్రధాని కీర్ స్టార్మర్ ఇవాళ భారతదేశానికి వచ్చారు. ఇది భారత దేశంలో ఆయన మొదటి అధికారిక పర్యటన. ఈ ఉదయం (అక్టోబర్ 8)న ముంబై చత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కీర్ బృందం దిగింది. వారిని మహారాష్ట్ర గవర్నర్ ఆచార్య దేవ్‌వ్రత్, ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలు ఏకనాథ్ షిండే, అజిత్ పవార్ సాదరంగా ఆహ్వానించారు. యూకే నుంచి 125 మంది సభ్యులతో గరిష్ట స్థాయి వాణిజ్య డెలిగేషన్‌తో వచ్చిన స్టార్మర్, అనంతరం ముంబైలో వ్యాపారవేత్తలతో సమావేశమయ్యారు. తాజ్‌మహల్ ప్యాలెస్‌లో వ్యాపారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా డిస్పోజబుల్ కెమెరాతో సెల్ఫీ తీసుకున్న ఆయన ఆటోగ్రాఫ్ మూమెంట్ వైరల్ అయింది. యూకే ప్రధాని కీర్ స్టార్మర్, భారత పర్యటన గురించి మన ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ లో ఒక పోస్ట్ చేశారు. 'భారత్‌కు మొదటి చారిత్రక సందర్శనకు వచ్చిన యూకే ప్రధాని కీర్ స్టార్మర్‌ను స్వాగతిస్తున్నా.. యూకే నుంచి వచ్చిన అతి పెద్ద వాణిజ్య డెలిగేషన్‌తో సమావేశం కోసం ఎదురుచూస్తున్నా.. రేపటి మా సమావేశంలో.. ఇరుదేశాలు బలమైన, పరస్పర లాభదాయక భవిష్యత్తు సాధించే దిశగా ముందుకు వెళ్లడానికి ఆత్రంగా ఎదురు చూస్తున్నాను' అని మోదీ పేర్కొన్నారు. ఇలా ఉండగా, బ్రిటన్ ప్రధాని భారత పర్యటన భారత్-యూకే భాగస్వామ్యానికి కొత్త అధ్యాయాన్ని రాస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రేపు, అక్టోబర్ 9, 2025న ముంబైలో పీఎం మోదీ, స్టార్మర్ మధ్య చర్చలు జరగనున్నాయని తెలిపింది. 'విజన్ 2035' రోడ్‌మ్యాప్ ప్రకారం, వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతికత, రక్షణ, భద్రత, వాతావరణం, ఆరోగ్యం, విద్య, ప్రజల మధ్య సంబంధాల్లో పురోగతిని సాధించడమే లక్ష్యంగా ఇరు దేశాలు సమావేశాల్లో చర్చించే అవకాశం ఉంది. భారత్-యూకే కాంప్రెహెన్సివ్ ఎకనామిక్ అండ్ ట్రేడ్ అగ్రిమెంట్ ఇందులో కీలక భూమిక పోషించే అవకాశం ఉంది. ఇలా ఉండగా, బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తన భారత పర్యటన గురించి, చాలా ఆసక్తికర సందేశాన్ని తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. 'నేను ముంబైలో బ్రిటిష్ వ్యాపారానికి నాంది పలుకుతున్నాను. ఎందుకంటే భారతదేశంలో బ్రిటిష్ వ్యాపారాలు వృద్ధి చెందితే, స్వదేశంలో(బ్రిటన్) ప్రజలకు మరిన్ని ఉద్యోగాలు లభిస్తాయి.' అని ఆయన పేర్కొన్నారు.

## భారత్‌తో యుద్ధం జరిగే అవకాశం..

### ఈసారి మాకే అనుకూలం: పాకిస్థాన్ రక్షణ మంత్రి

**న్యూఢిల్లీ :** భారత్‌తో యుద్ధం జరిగే అవకాశాలను కొట్టిపారేయలేమని, ఒకవేళ అలాంటి పరిస్థితి వస్తే తమకు అనుకూల ఫలితాలు ఉంటాయని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పేర్కొన్నారు. అయితే, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలను తాను కోరుకోవడం లేదని ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.ముప్పు పొంచివున్న మాట వాస్తవమని ఆయన అన్నారు. ఒకవేళ యుద్ధం జరిగితే గతంలో కంటే మెరుగైన ఫలితాలు పాకిస్థాన్ సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌లో ప్రజలంతా ఒకరితో ఒకరు వాదించుకున్నా, విభేదాలు ఉన్నా భారత్‌తో యుద్ధం వస్తే మాత్రం ఐక్యంగా ఉంటామని ఆయన అన్నారు. చరిత్రను పరిశీలిస్తే భారత్ ఎప్పుడూ ఒకే దేశంగా లేదని ఆయన అభిప్రాయపడ్డారు.సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్‌ను భారత ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది ఇటీవల హెచ్చరించారు. భారత్ పూర్తిగా సన్నద్ధంగా ఉందని, ఆపరేషన్ సిందూర్ సమయంలో మాదిరి సహనం ఈసారి ప్రదర్శించబోమని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్ ప్రపంచ పటంలో నిలబడాలంటే సీమాంతర ఉగ్రవాదాన్ని ఆపి తీరాలని, లేదంటే ఆ దేశాన్ని చరిత్ర నుంచి తుడిచి పెట్టవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ వ్యాఖ్యలకు పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ పైవిధంగా ప్రతిస్పందించారు.

## మోత మ్రోగిస్తున్న దీవాళి, వెండి

**ముంబై :** ఖరీదైన లోహాల గురించి ప్రస్తావన వస్తే ముందు వరుసలో ఉంటుంది బంగారం. పైగా ఇటీవల కాలంలో బంగారం ధర అంతకుమించి అనే స్థాయిలో పెరిగిపోతుంది. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియడం లేదు కానీ.. ప్రస్తుతానికి అయితే ధర తారాజువ్వలాగా ఆకాశంలో ప్రయాణం చేస్తోంది. ఒకప్పుడు తులం బంగారం ధర 50 నుంచి 60 వేల మధ్యలో ఉండేది. కానీ ఈ ఏడాది మాత్రం ఏకంగా 1,20,000 మార్కును దాటిపోయింది. లక్ష రూపాయలకు తులం అంటేనే చాలామంది నోర్లు వెళ్లబెట్టారు. కానీ ఇప్పుడు లక్ష 50 వేల వరకు వెళ్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. మరికొందరేమో ధర తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ ఊగిసలాట మధ్య మరో చర్చ కూడా మొదలైంది.బంగారమే అత్యంత ఖరీదైన లోహం అనుకుంటే.. ఇప్పుడు దానిని మించిపోయేలా ఉంది వెండి. ఒకప్పుడు వెండికి అంతగా డిమాండ్ గా ఉండేది కాదు. కిలో ధర మహా అయితే 20 నుంచి 40 వేల మధ్యలో ఉండేది. కానీ ఇప్పుడు రెండు కిలో ధర లక్ష రూపాయలను మించిపోయింది. అంతేకాదు ధరలో బంగారంతో పోటీపడుతోంది. గడిచిన ఏడాదిలోనే వెండి ధర ఏకంగా 54 శాతం పెరిగింది. పారిశ్రామిక రంగంలో వెండిని విపరీతంగా వినియోగిస్తున్నారు. సోలార్ ప్యానల్స్, ఎలక్ట్రానిక్స్ రంగాలలో వెండికి విపరీతమైన డిమాండ్ ఉంది. ఇది ఇలాగే ఉంటే వెండి కిలో ధర 2 లక్షలకు చేరుకుంటుందని, వచ్చే ఐదేళ్లలో మూడు లక్షల బాగా వెళుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్వెస్టర్లు కూడా బంగారం పై కంటే వెండి మీద ఎక్కువ పెట్టుబడి పెడుతున్నట్టు తెలుస్తోంది.ఇటీవల కాలంలో ప్రపంచ వ్యాప్తంగా సౌర విద్యుత్ వినియోగం పెరిగిపోయింది. సౌర విద్యుత్ తయారీలో వెండి కి విపరీతమైన ప్రాధాన్యం ఉంటుంది. అందువల్లే వెండిని ఎక్కువగా వినియోగిస్తున్నారు. ప్యానెల్స్ నిర్మాణంలో వెండికి ప్రాధాన్యం ఇస్తున్నారు. అందువల్లే వెండి ధర విపరీతంగా పెరుగుతుంది. వచ్చే మూడు సంవత్సరాలలో బంగారానికి డిమాండ్ తగ్గిపోతుందని.. ఇదే సమయంలో వెండికి గిరాకీ పెరుగుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.. "ఒకప్పుడు వెండికి అంతగా గిరాకీ ఉండేది కాదు. పారిశ్రామిక అవసరాలు పెరిగిపోయాయి. సౌర విద్యుత్ ఫలకాల తయారీలో వెండి వినియోగం ఎక్కువైంది. అందువల్లే ఈ లోహానికి డిమాండ్ పెరిగింది. భవిష్యత్తు కాలంలో ధర మరింత ఎక్కువయ్యే అవకాశం ఉందని" నిపుణులు పేర్కొంటున్నారు.

## 'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?

నవీ ముంబై: 2008 ముంబైలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై యుద్ధానికి దిగాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అమెరికా ఒత్తిడి వల్ల దాన్ని విరమించుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గి పాకిస్తాన్‌పై యుద్ధాన్ని విరమించుకున్నది మీరు కాదా? అంటూ చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు మోదీ. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి బుధవారం హాజరైన ప్రధాని మోదీ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావన తేకుండానే కాంగ్రెస్ తీరును తూర్పారబట్టారు. ' 2008లో దేశ వాణిజ్య రాజధాని ముంబైపై ఉగ్రవాదులు భీకర దాడికి దిగితే కాంగ్రెస్ ఏం చేసింది?. వారి బలహీనతను నిరూపించుకుంది. టెర్రరిజం ముందు మోకరిల్లింది' ఇదే విషయాన్ని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడే చెప్పారు' అంటూ విమర్శలు గుప్పించారు, '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి. ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు. మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట. ఇది కదా వేరే దేశ ఒత్తిడికి లొంగడమంటే?' అని మోదీ ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈ ఏడాది జూలై నెలలో చిదంబరం మాట్లాడుతూ.. 2008లో అంతటి ఉగ్రదాడి జరిగిన దానికి కారణమైన పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు వద్దనుకున్నారో చెప్పారు. తాను హోంమంత్రిగా ఉన్న ఆ సమయంలో అమెరికా ఒత్తిడి కారణంగానే దేశంలో అంతటి విధ్వంసాన్ని ఉగ్రవాదులు సృష్టించినా పాక్‌పై యుద్ధాన్ని వద్దనుకున్నామన్నారు ఓ కాంగ్రెస్ నేత. ఇది ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. చిదంబరం చేసిన వ్యాఖ్యలను సమయం వచ్చినప్పుడల్లా బీజేపీ ఎండగడుతూనే ఉంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించదనేది చిదంబరం వ్యాఖ్యలతో నిరూపితమైందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తాజాగా ప్రధాని నరేంద్ర మోదీ సైతం.. మూడు నెలల క్రితం చిదంబరం వ్యాఖ్యలను లేవనెత్తుతూ కాంగ్రెస్ వైఖరిపై ధ్వజమెత్తారు.

**ల'అమెరికా' ఒత్తిళ్లకు తలొగ్గామని మీరే అన్నారు కదా?**

2008 ముంబైలో జరిగిన విధ్వంసకర ఉగ్రదాడి తర్వాత పాకిస్తాన్‌పై యుద్ధానికి దిగాలనే ఆలోచన ఉన్నప్పటికీ, అమెరికా ఒత్తిడి వల్ల దాన్ని విరమించుకున్నామని కాంగ్రెస్ సీనియర్ నేత పి చిదంబరం ఇటీవల చేసిన వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోదీ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంతర్జాతీయ ఒత్తిళ్లకు తలొగ్గి పాకిస్తాన్‌పై యుద్ధాన్ని విరమించుకున్నది మీరు కాదా? అంటూ చిదంబరం చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి పరోక్షంగా విమర్శలు గుప్పించారు మోదీ. నవీ ముంబైలో అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి బుధవారం(అక్టోబర్ 8) హాజరైన ప్రధాని మోదీ.. కాంగ్రెస్‌పై మండిపడ్డారు. ఇక్కడ ఎవరి పేరు ప్రస్తావన తేకుండానే కాంగ్రెస్ తీరును తూర్పారబట్టారు. ' 2008లో దేశ వాణిజ్య రాజధాని ముంబైపై ఉగ్రవాదులు భీకర దాడికి దిగితే కాంగ్రెస్ ఏం చేసింది?. వారి బలహీనతను నిరూపించుకుంది. టెర్రరిజం ముందు మోకరిల్లింది' ఇదే విషయాన్ని ఓ సీనియర్ కాంగ్రెస్ నాయకుడే చెప్పారు' అంటూ విమర్శలు గుప్పించారు, '26/11 అనేది దేశంపై జరిగిన అత్యంత జుగుప్సాకరమైన ఉగ్రదాడి. ఈ దాడి ప్రతీ ఒక్కరికీ తెలుసు. అయినా ఆ దాడికి పాల్పడిన వారిపై ప్రతీకారం తీర్చుకోలేదు. ఆ సమయంలో హోంమంత్రిగా ఉన్న ఓ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈ విషయాన్ని చెప్పారు. మన దేశానికి మరొక దేశం యుద్ధం వద్దని హితబోధ చేయడంతో పాక్‌తో యుద్ధానికి బలగాల్ని పంపలేదంట. ఇది కదా వేరే దేశ ఒత్తిడికి లొంగడమంటే?' అని మోదీ ప్రశ్నల వర్షం కురిపించారు. కాగా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఈ ఏడాది జూలై నెలలో చిదంబరం మాట్లాడుతూ.. 2008లో అంతటి ఉగ్రదాడి జరిగిన దానికి కారణమైన పాకిస్తాన్‌తో యుద్ధాన్ని ఎందుకు వద్దనుకున్నారో చెప్పారు. తాను హోంమంత్రిగా ఉన్న ఆ సమయంలో అమెరికా ఒత్తిడి కారణంగానే దేశంలో అంతటి విధ్వంసాన్ని ఉగ్రవాదులు సృష్టించినా పాక్‌పై యుద్ధాన్ని వద్దనుకున్నామన్నారు ఓ కాంగ్రెస్ నేత. ఇది ఇప్పుడు బీజేపీకి ఆయుధంగా మారింది. చిదంబరం చేసిన వ్యాఖ్యలను సమయం వచ్చినప్పుడల్లా బీజేపీ ఎండగడుతూనే ఉంది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం.. పాకిస్తాన్‌కు అనుకూలంగా వ్యవహరించదనేది చిదంబరం వ్యాఖ్యలతో నిరూపితమైందని బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది.

# సోలో బతుకే సో బెటర్

# కమలం దారి అదేనా

**హైదరాబాద్ :** తెలంగాణ బీజేపీ ఒక విషయంలో మాత్రం స్పష్టంగా ఉంది. ఏ ఎన్నిక జరిగినా ఒంటరి పోరాటానికే సిద్ధమవుతుంది. మిగిలిన పార్టీల నేతలను తమలో కలుపుకుని మరింత బలోపేతమై తెలంగాణ రాష్ట్రాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. మిగిలిన రాష్ట్రాల్లో ఇతర పార్టీలతో పొత్తు పెట్టుకున్నప్పటికీ తెలంగాణలో మాత్రం అందుకు ససేమిరా అంగీకరించడం లేదు. సొంతంగా తెలంగాణలో ఎదగడమే దాని అసలు లక్ష్యంగా కనిపిస్తుంది. రాష్ట్ర నాయకులు మాత్రమే కాదు.. కేంద్ర నాయకత్వం కూడా ఈ విషయంలో ఒకే మాట.. ఒకే తీరు. తమకు ఎవరితోనూ పొత్తు అవసరం లేదన్న అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టేస్తున్నారంటే బీజేపీ లో అంత కాన్ఫిడెన్స్ ఎందుకు పెరిగిందన్న దానిపై రాజకీయంగా చర్చ జరుగుతుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లోనూ ఒంటరి పోరు చేయాలని నిర్ణయించింది. . 2014కు ముందు ఆంధ్రప్రదేశ్, తెలంగాణలు ఉమ్మడి రాష్ట్రంగా ఉండేవి. అప్పుడు పార్టీ అధ్యక్ష పదవిలో ఎవరున్నప్పటికీ రెండు చోట్ల పెద్దగా పార్టీకి ఎదుగుదల కనిపించలేదు. కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత మాత్రం ఆంధ్రప్రదేశ్ లో తన బలాన్ని ఏ మాత్రం పెంచుకోలేకపోయింది. అయితే అక్కడ కూటమిని కట్టింది. తెలుగుదేశం పార్టీ, జనసేనతో కలసి అధికారంలోకి రాగలిగింది. అవసరమైన స్థానాలను పొందగలిగింది. రాష్ట్ర విభజన జరిగిన తొలి ఎన్నికలోనూ టీడీపీ, బీజేపీ కలసి పోటీ చేసి అధికారంలోకి రాగలిగాయి. 2019 ఎన్నికల్లో విడిగా పోటీ చేసి ఓటమిని చవిచూశాయి. బీజేపీకి అయితే ఒక్క శాతం ఓట్లతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీలు కలసి సూపర్ విక్టరీని సాధించాయి. దసరా షాపింగ్ గ్రైడీ అయిపోండి దొరా సొంతంగా గ్రాఫ్ పెంచుకునేలా... ఇక తెలంగాణలోకి వచ్చేసరికి బీజేపీ గ్రాఫ్ సొంతంగా పెంచుకుంటూ పోతుంది. 2014 ఎన్నికల్లో కొన్ని సీట్లను గెలిచిన బీజేపీ 2018 శాసనసభ ఎన్నికల్లో మాత్రం కేవలం ఒక్క స్థానంతోనే



సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే 2023 ఎన్నికల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా భారతీయ జనతా పార్టీ ఎనిమిది స్థానాల్లో గెలిచింది. అలాగే 2024 పార్లమెంటు ఎన్నికల్లోనూ ఎనిమిది పార్లమెంటు స్థానాల్లో విజయం సాధించి మరింత గ్రాఫ్ ను మెరుగుపర్చుకుంది. అందుకే ఏపీలో కూటమి ఉన్నప్పటికీ, తెలంగాణలో మాత్రం తెలుగుదేశం పార్టీ, జనసేనలతో పొత్తు ఉండబోదని ఆ పార్టీ నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. తెలంగాణలో ఆ రెండు పార్టీలు సీమాంధ్రకు చెందిన పార్టీలుగా గుర్తింపు పొందడంతో దూరం పెట్టారన్నది వాస్తవం. వచ్చే నెలలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ ఎన్నికలోనూ బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు లేవన్నది పార్టీ నేతల అభిప్రాయంగా ఉంది. జూబ్లీ హిల్స్ నియోజకవర్గంలో టీడీపీతో పాటు సినిమా వాళ్లు ఎక్కువగా ఉన్నప్పటికీ ఈ రెండు పార్టీలతో పొత్తుకు కమలనాధులు సిద్ధంగా లేరన్నది వాస్తవం. ఒక్కసారి పొత్తు పెట్టుకుంటే రాజకీయంగా ఆంధ్ర సెంటిమెంట్ ను ప్రత్యర్థులు పైకి ఎగదోసే అవకాశముందని భావించి పొత్తు లేదని ముందుగానే నేతలు కుండబద్దలు కొట్టేస్తు?న్నారు. కూటమి అంత వరకే ఉంటుందని, బార్డర్ దాటి ఇటు వైపు మాత్రం రాదని తెలంగాణ బీజేపీ నేతలు నమ్మకంగా చెబుతున్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు ఎప్పుడు జరిగినా ఒంటరిపోరాటమేనని స్పష్టం చేస్తున్నారు.

# వరంగల్‌లో రైల్వే మెగా డిపో

**వరంగల్ :** తెలుగు రాష్ట్రాల్లో రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా సామర్థ్యం పెంచేందుకు రూ.1,361 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. ఇందులో రూ.908 కోట్లతో మహబూబాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలోనే తొలిసారిగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కానుంది. ఇది రైళ్ల నిర్వహణను వేగవంతం చేసి, ఉపాధి అవకాశాలను పెంచుతుంది. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాలకు సంబంధించి కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ముఖ్యంగా సరకు రవాణా రైళ్ల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచడం లక్ష్యంగా రూ.1,361 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సౌత్ సెంట్రల్ రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తం నిధుల్లో సింహభాగం అంటే రూ.908.15 కోట్లు తెలంగాణలోని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న మహబూబాబాద్‌లో మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కోసం కేటాయించారు. సౌత్ సెంట్రల్ రైల్వే చరిత్రలో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటు కావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఈ మెగా డిపో అందుబాటులోకి వస్తే సరకు రవాణా రైళ్లకు సంబంధించి అన్ని రకాల కీలక నిర్వహణ పనులు ఇక్కడే జరుగుతాయి. ఇందులో పీరియాడికల్ ఓవర్‌హాలింగ్, రెగ్యులర్ ఓవర్ హాలింగ్ వంటి ప్రధాన నిర్వహణ కార్యకలాపాలు, అలాగే సిక్ లైన్, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి అత్యాధునిక సదుపాయాలు కూడా అందుబాటులోకి రానున్నాయి. దీని ద్వారా సరకు రవాణా రైళ్ల మరమ్మత్తులు, తనిఖీలు మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తవుతాయి. అంబ్రెల్లా వర్క్స్ కింద మంజూరైన ఈ ప్రాజెక్టులు తెలుగు రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు ఎంతో బలాన్నిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. రైల్వే మౌలిక సదుపాయాలు విస్తరించడం వలన రైళ్ల ఆలస్యం తగ్గుతుం దని.., సరకు రవాణా వేగం పెరుగుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లాకు ఈ డిపో రాకతో ఈ ప్రాంతంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడటంతో పాటు, స్థానిక పారిశ్రా మికాభివృద్ధికి కూడా దోహదపడుతుందని అంటున్నారు. ఈ మెగా డిపో ద్వారా సరకు రవాణా వ్యవస్థ మరింత పటిష్టమై, కేంద్ర ప్రభుత్వ గతిశక్తి మిషన్ లక్ష్యాలను చేరుకోవడానికి సౌత్ సెంట్రల్ రైల్వేకు ఒక కీలకమైన చర్యగా పరిగణిం చవచ్చునని చెబుతున్నారు. త్వరలోనే ఈ రైల్వే మెగా డిపో నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు.



## ముందుకు సాగని కాజీపేట రైల్వే పనులు

కాజీపేట రైల్వే జంక్షన్‌లో అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ కింద చేపట్టిన సుమారు రూ.36 కోట్ల అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పనులు ప్రారంభమై సంవత్సరం దాటినా.. ఒక్క రెండో తరగతి వెయిటింగ్ హాల్ మినహా మిగతా నిర్మాణాలు అసంపూర్తిగానే ఉన్నాయి. ప్లాట్‌ఫారాల ఆధునీకరణ, షెడ్ల నిర్మాణం, ఆధునిక కాలినడక వంతెన, స్టేషన్ ప్రాంగణం విస్తరణ వంటి పనులను ఈ పథకంలో భాగంగా చేపట్టారు. అయితే అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. కాజీపేటకు కేటాయించిన నిధుల్లో కొంత భాగాన్ని జనగామ, వరంగల్ రైల్వే స్టేషన్లకు పంపిణీ చేయడంతో పనుల వేగం తగ్గిందని తెలుస్తోంది. నిధుల కొరత కారణంగానే పనులు మధ్యలో ఆగిపోయాయనే ఆరోపణలు కూడా ఉన్నాయి. కాజీపేట రైల్వే స్టేషన్ నుంచి నిత్యం సుమారు 15,000 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా, స్టేషన్ ప్రాంగణంలో మొదలుపెట్టిన పనులు మధ్యలోనే ఆగిపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రధానంగా, ప్లాట్‌ఫారాలపై షెడ్లు సరిగా లేకపోవడంతో వర్షం పడితే ప్రయాణికులు తడిసిపోతున్నారు. మరుగుదొడ్లు కూడా నిర్మాణ దశలో ఉండటంతో ప్రయాణికుల కష్టాలు వర్ణనాతీతంగా మారాయి. అభివృద్ధి పనుల్లో ప్రధాన అడ్డంకులుగా కొన్ని కార్యాలయాల తరలింపు నిలిచింది. ఒకటో నంబరు ప్లాట్‌ఫారం చివర ఉన్న రైల్వే మెయిల్ సర్వీసు కార్యాలయాన్ని తొలగించి, ప్లాట్‌ఫారాన్ని విస్తరించాల్సి ఉంది. కొత్త భవనం నిర్మాణం పూర్తయినప్పటికీ.. గుత్తేదారు దాన్ని అప్పగించకపోవడంతో ఆర్ఎంఎస్ తరలింపు ప్రక్రియలో ఆలస్యం జరుగుతోంది. రైల్వే స్టేషన్ ప్రాంగణం పూర్తిగా అస్తవ్యస్తంగా, గుంతలమయమైన రోడ్డుతో వాహనాల రాకపోకలకు కష్టంగా ఉంది. ఇక్కడ ఉన్న రన్నింగ్ రూం, ఆర్‌పీఎఫ్ కార్యాలయాన్ని తొలగించాల్సి ఉంది. ఈ ఆర్‌పీఎఫ్ కార్యాలయానికి సంబంధించి కొత్త భవనాన్ని ప్లాట్‌ఫారం మీద నిర్మించాల్సి ఉంది. దీనికి మరో ఏడాది సమయం పట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. మొదట స్టేషన్ లోపలి పనులను ప్లాట్‌ఫారాలు, షెడ్లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి, లిఫ్టులు/ఎస్కేలేటర్‌లు పూర్తి చేసి, ఆ తర్వాత స్టేషన్ ముందు భాగాన పనులు చేపట్టాలని రైల్వే శాఖ యోచిస్తున్నట్టు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, ఈ పనుల ఆలస్యం మాత్రం ప్రయాణికులకు అసౌకర్యాన్ని కలిగిస్తోంది. అధికారులు త్వరితగతిన నిధులు విడుదల చేసి.. పనుల్లో వేగం పెంచాలని ప్రయాణికులు కోరుతున్నారు

## పార్టీకి ఇబ్బందిగా మారిన మంత్రుల గొడవలు

**హైదరాబాద్ :** కాంగ్రెస్ పార్టీకి శత్రువుల ఎవరూ ఉండరు. ప్రత్యర్థులు కూడా ఎవరూ ఏమీ చేయలేరు. కానీ కాంగ్రెస్ ఓటమికి మాత్రం కారణం ఆ పార్టీనేతలేనని చెప్పాలి. జనం ఓట్లేసి గెలిపించి అధికారాన్ని అప్పగించినా దానిని నిలుపుకోవడం చేతకాని ఏకైక పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీయేనని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. ఎవరు వారు తోపులు. తమవల్లనే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న ఫీలింగ్ బలంగా నేతల్లో ఉంటుంది. అందుకే వారు ఏమాట్లాడుతున్నారో.. ఎవరికీ అర్థం కాదు. గతంలో మాదిరి కాదు. ఇప్పుడు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు ప్రజల వద్దకు చేరుతున్నాయి. భయం లేదు.. భక్తి లేదు.. అందుకే కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలే శత్రువులు అని చెప్పడానికి సందేహం లేదు. ఒక్కోసారి వారు చేసే వ్యాఖ్యలు పార్టీ పతనానికి కూడా దారి తీస్తాయి. తాజాగా మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలువైరల్ గా మారాయి. మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆలస్యంగా సభకు రావడంతో పొన్నం ప్రభాకర్ చేసిన వ్యాఖ్యలు మీడియా మైకులు క్యాచ్ చేశాయి. అంతటి పరుష పదజాలాన్ని నిజంగా పొన్నం ప్రభాకర్ గతంలో ఎన్నడూ ఉపయోగించలేదు. స్టూడెంట్ యూనియన్ నుంచి వచ్చిన నేత కావడంతో ఆచి తూచి వ్యవహరించే నేతగా పార్టీలో గుర్తింపు పొందిన పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ గురించి చేసిన వ్యాఖ్యలు ఒక సామాజికవర్గం వారిని కించపర్చే విధంగా మారాయి. కానీ తాను అడ్లూరి లక్ష్మణ్ గురించి మాట్లాడలేదని పొన్నం ప్రభాకర్ ఇప్పటికీ సమర్థించుకుంటున్నారు. అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ లది ఒకే జిల్లా. ఇద్దరూ కరీంనగర్ జిల్లాకు చెందిన నేతలు కావడంతో ఏదైనా పాత పగలు ఉన్నాయేమోనని కార్యకర్తలు కూడా భావిస్తున్నారు. కానీ అడ్లూరి లక్ష్మణ్ మాత్రం తాను మాదిగ సామాజికవర్గానికి చెందిన వాడిని కాబట్టి, మంత్రి పదవి వచ్చిందని పొన్నం ఇటువంటి వ్యాఖ్యలు చేశారంటున్నారు. ఆయన తనకు తాను తప్పు తెలుసుకుని క్షమాపణ చెప్పాలంటున్నారు. మరొకవైపు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇద్దరి మంత్రుల మధ్య మొదలయిన రచ్చ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. రేపు ఇద్దరినీ కూర్చోబెట్టి మాట్లాడతామని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

## అడ్లూరి లక్ష్మణ్‌కు పొన్నం ప్రభాకర్ క్షమాపణ

-మొదటిపేజీ తరువాయి

సూచన మేరకు 42 శాతం రిజర్వేషన్ల కోసం మా పోరాటం జరుగుతుంది. మేమంతా ఐక్యంగా భవిష్యత్ లో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం కోసం పని చేస్తాం. అడ్లూరి లక్ష్మణ్ కి వ్యక్తిగతంగా క్షమాపణలు చెప్తున్న.. కరీంనగర్ లో మాదిగ సామాజిక వర్గం మేమంతా కలిసి పెరిగాం. ఆ అపోహ ఉండవద్దని విజ్ఞప్తి చేస్తున్న' అని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ భేటీలో మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేన రెడ్డి ,సంపత్ కుమార్, అనిల్ ,వినయ్ కుమార్ పాల్గొన్నారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులను సమన్వయ పరిచారు. మంత్రుల మధ్య ఏర్పడ్డ అభిప్రాయ బేధాలను సరిదిద్దడంతో వివాదం సద్దుమణిగింది. తాను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, అయితే తన మాటలకు నొచ్చుకున్నారని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. ఉదయం పొన్నం ప్రభాకర్ ఓ ప్రకటన చేశారు. 'మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు సోదరులవంటివారు. కాంగ్రెస్ లో మాకు 30 సంవత్సరాలుగా ఉన్న స్నేహబంధం రాజకీయాలకు మించినది. మా ఇద్దరి మధ్య ఉన్న అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే ఉంటాయి. నేను అడ్లూరి లక్ష్మణ్ పై ఎటువంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదు. అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నేతనైన నాకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం ఉండదు.రాజకీయ దురుద్దేశంతో కొంతమంది నా వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేసి చూపారు. దాంతో ఏర్పడిన అపార్థాల వల్ల అన్నలాంటి వ్యక్తి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకుందని తెలిసి తీవ్రంగా విచారిస్తున్నాను. అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మనసు నొచ్చుకొని ఉంటే అందుకు చింతిస్తున్నాను. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో మేము ఇద్దరం కలిసికట్టుగా కృషి చేస్తామని' పొన్నం ప్రభాకర్ అన్నారు.

## పోటీ చేసే అభ్యర్థులకు ఈసీ గైడ్ లైన్స్

-మొదటిపేజీ తరువాయి

అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ధారించింది. జడ్పీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.4 లక్షలు, ఎంపీటీసీ అభ్యర్థి గరిష్టంగా రూ.1.5 లక్షలు ఖర్చు చేయవచ్చు. ఇక 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీలో సర్పంచ్ అభ్యర్థి రూ.2.5 లక్షల వరకు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే రూ.1.5 లక్షల వరకే ఖర్చు చేయాలని ఈసీ పేర్కొంది. అలాగే 5000 కంటే జనాభా ఎక్కువ ఉన్న పంచాయతీలో వార్డు సభ్యుడు రూ.50 వేలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉంటే గరిష్టంగా రూ.30 వేలు ఖర్చు చేయవచ్చు. అభ్యర్థులు తప్పనిసరిగా తమ బ్యాంక్ ఖాతా వివరాలను సమర్పించాలి. దాంతో పాటు ఎన్నికల ఖర్చుల వివరాలు ఇవ్వాలి. అభ్యర్థులు నామినేషన్ పత్రాలతో పాటు తమ అర్హతలు, క్రిమినల్ చరిత్ర, ఆస్తులతో పాటు అప్పులు, చదువు వివరాలపై సెల్ఫ్ డిక్లరేషన్ అఫిడవిట్ దాఖలు చేయాలి. ఒక్క వివరాలు లేకపోయినా నామినేషన్ రిజెక్ట్ అవుతుంద. అఫిడవిట్‌లో తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.

**అభ్యర్థులు ఎంత డిపాజిట్ చేయాలి..**

స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు పోటీచేసే కేటగిరీని బట్టి డిపాజిట్ చేయాలి. జడ్పీటీసీ అభ్యర్థి (జనరల్?) అయితే రూ.5 వేలు.. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు అయితే రూ. 2,500 డిపాజిట్ చేయాలి. ఎంపీటీసీ అభ్యర్థులు రూ.2,500 (జనరల్).. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1,250.. సర్పంచ్ ?అభ్యర్థి జనరల్ అయితే రూ.2 వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.1000.. వార్డు సభ్యుడు జనరల్ అయితే రూ.500.. ఎస్సీ, ఎస్టీ, బీసీలు యితే రూ.250 డపాజిట్ చేయాలి. అభ్యర్థులు పంచాయతీల పన్ను బకాయిలతో పాటు కరెంట్? బిల్లులు చెల్లించి రసీదులు తీసుకోవాలి. ముఖ్యంగా అభ్యర్థులు క్యాస్ట్ సర్టిఫికెట్స్ తీసుకుని ఉండాలి.

## ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నామినేషన్ ప్రక్రియ

**హైదరాబాద్:** తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాదులు బలమైన వాదనలు వినిపించారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ రేపటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకారమే నామినేషన్ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. గురువారం ఉదయం నుంచి జడ్పీటీసీ, ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ ఉంటుందన్నారు. బీసీ రిజర్వేషన్ల కేసు కచ్చితంగా గెలుస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. దాదాపు 90 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో కుల సర్వే జరిగిందని, బీసీల నోటి ముద్దను భాజపా లాగే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుచుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు లైన్ క్లియర్..




-మొదటిపేజీ తరువాయి

తామంతా సిద్ధంగా ఉన్నామని అన్ని జిల్లాల కలెక్టర్లు ఈసీకి తెలిపారు. నానినేషన్ల సందర్భంగా శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా చూసుకోవాలని ఈసీ ఆదేశించారు.

**రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ..**

కాగా, 5 దశల్లో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఈసీ షెడ్యూల్ ప్రకటించిన సంగతి తెలిసిందే. గురువారం (అక్టోబర్ 9) నాడు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు తొలి నోటిఫికేషన్ విడుదల చేస్తారు. అనంతరం ఉదయం 10:30 గంటల నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభిస్తారు. అలాగే అక్టోబర్ 13 నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు రెండో విడత నామినేషన్ల ప్రక్రియ మ్మొదలుపెడతారు. అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీ తొలి విడత పోలింగ్.. అక్టోబర్ 27న రెండో విడత పోలింగ్ ఉంటుంది. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

**మూడు దశల్లో గ్రామ పంచాయతీ..**

అలాగే మూడు విడతల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ నిర్ణయించింది. అక్టోబర్ 17న సర్పంచ్ ఎన్నికలకు తొలి విడత నోటిఫికేషన్ జారీ చేస్తుంది ఎన్నికల కమిషన్. అక్టోబర్ 17 నుంచి 19 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. అక్టోబర్ 31న తొలి విడత పోలింగ్, ఫలితాలు ఉంటాయి. ఇక, అక్టోబర్ 21న రెండో విడత నోటిఫికేషన్ విడుదల చేస్తారు. రెండో విడతలో అక్టోబర్ 21న నుంచి 23 వరకు నామినేషన్ల స్వీకరణ.. నవంబర్ 4న రెండో విడత పోలింగ్ నిర్వహించి అదే రోజున ఫలితాలు విడుదల చేస్తారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు అక్టోబర్ 25న నోటిఫికేషన్ ఇచ్చి.. అక్టోబర్ 25 నుంచి 27 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. మూడో విడత సర్పంచ్ ఎన్నికలకు నవంబర్ 8న పోలింగ్ నిర్వహించి ఫలితాలు వెల్లడిస్తారు. అయితే, తెలంగాణ హైకోర్టు స్టే కారణంగా 14 ఎంపీటీసీ, 27 గ్రామ పంచాయతీలు, 246 వార్డులకు ఎన్నికలు వాయిదా పడ్డాయి.

## సంపాదకీయం

# కులరాజకీయాల కురుక్షేత్రం బిహార్

ఒకప్పుడు బిహార్ రాష్ట్రంలో ఎన్నికలు జరిగితే పెద్దగా ఆసక్తి ఉండేది కాదు. ఇప్పుడు మాత్రం అలా కాదు. పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు జరగబోతున్న ఎన్నికలు దేశవ్యాప్తంగా చర్చకు దారి తీస్తున్నాయి. ఆ ఎన్నికల రాజకీయ సెగతో అన్ని పార్టీలు ఉక్కిరిబిక్కిరవుతున్నాయి. కుల రాజకీయాలకు పెట్టింది పేరైన బిహార్ రాష్ట్రంలో పలు చిన్న పార్టీలు కూడా కీలకపాత్ర పోషించనున్నాయి. గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు జరగనున్న ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి, మహాఘట్ బంధన్ (ఎంజీబీ) కూటముల్లో మార్పులు, చేర్పులతో పాటు రాష్ట్రంలో కొత్త పార్టీల రంగప్రవేశం చేశాయి. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికలు ఆసక్తికరంగా మారాయి. ఒక్క మాటలో చెప్పాలంటే బిహార్ ఎన్నికలు జాతీయ, ప్రాంతీయ పార్టీలకు సవాళ్లుగా మారుతున్నాయి. 13 కోట్లకు పైగా జనాభాతో 243 స్థానాలున్న రాష్ట్రంలో ఈసారి కూడా రాజకీయాలు ఎప్పటిలాగే కుల సమీకరణాల చుట్టే తిరుగుతూ అన్ని పార్టీలకు కురుక్షేత్రంగా మారాయి. రాష్ట్రంలో అధికార ఎన్‌డీఏ కూటమిలో జేడీయూ, బీజేపీ, ఎల్జేపీ ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. ప్రతిపక్ష ఎంజీబీ కూటమిలో ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలు ప్రధాన పార్టీలుగా ఉన్నాయి. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమిలో ఉన్న వికశీల్ ఇన్సాన్ పార్టీ (వీఐపీ) ప్రస్తుతం ఎమ్జీబీ కూటమిలో ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసిన ఎల్జేపీ ఇప్పుడు ఎన్‌డీఏలో ఉంది. రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ (ఆర్ఎల్ఎస్పీ) జేడీ (యూ) లో విలీనమైంది. ఈ రెండు కూటములను సవాల్ చేస్తూ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ జన సురాజ్ పార్టీ కూడా ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 5 స్థానాల్లో గెలిచిన ఏఐఎంఐఎం రాబోయే ఎన్నికల్లో కూడా మైనార్టీ ఓట్లపై ప్రభావం చూపనుంది. నితీష్ కుమార్ తన సీఎం పీఠం కాపాడుకుంటూ పలుమార్లు కూటములు మార్చారు. 2015లో ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కలిసి పోటీ చేసి ముఖ్యమంత్రి అయిన నితీష్ 2017లో బయటకు వచ్చి బీజేపీతో కలిశారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డీఏ తరఫున పోటీచేసిన నితీష్ కుమార్ మరోసారి ముఖ్యమంత్రి అయ్యారు. స్వ ప్రయోజనాలే లక్ష్యంగా నితీష్ కుమార్ ఇలా పదే పదే పొత్తులు, కూటములను మారుస్తుండడంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నాటికి నితీష్‌పై విశ్వసనీయత అనేది జేడీ (యూ)కి, ఎన్‌డీఏకు సవాలుగా మారింది. నితీష్ కుమార్ వరుసగా కూటములు మార్చడం వల్ల ఆయన విశ్వసనీయతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ముస్లిం ఓటర్లలో ఆయనపై విరక్తి పెరిగింది. బీజేపీతో ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరన్న విషయంలో స్పష్టత లేకపోవడం గందరగోళం సృష్టిస్తోంది. బీజేపీ ఎక్కువ సీట్లు కోరుతుండగా, జేడీయూ బలహీనపడే ప్రమాదం ఉంది. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ 10 లక్షల ఉద్యోగాల హామీతో యువతను ఆకర్షిస్తున్నారు. అయితే, ఆయన తండ్రి లాలూ ప్రసాద్ యాదవ్ వారసత్వాన్ని కొనసాగిస్తున్నప్పటికీ, పార్టీపై ఉన్న అవినీతి ముద్రను తొలగించడం కష్టమవుతోంది. కాంగ్రెస్ బలహీనత, వామపక్షాల పరిమిత శక్తి కారణంగా కూటమి ఐక్యత కష్టంగా కనిపిస్తున్నా, యాదవులు, ముస్లింలు వంటి బలమైన ఓటు బ్యాంక్ వీరి ఆధారంగా ఉంది. ప్రశాంత్ కిషోర్ స్థాపించిన జన సురాజ్ పార్టీ విద్య, ఆరోగ్యం, పారదర్శక పాలన వంటి అంశాలను ప్రధానంగా ఎత్తి చూపుతోంది. పట్టణ యువతలో ఈ పార్టీకి ఆకర్షణ పెరుగుతోంది. అయితే గ్రామీణ ప్రాంతాల్లో కుల రాజకీయాలే బలంగా ఉండటం వల్ల దాని ప్రభావం పరిమితంగానే ఉండవచ్చు. అయినప్పటికీ ఈ పార్టీ ప్రధాన కూటముల ఓట్లను విభజించే సామర్థ్యం కలిగి ఉంది. బిహార్‌లో ఓబీసీ, ఎస్సీ, ముస్లిం వర్గాలు కలిపి 80%కు పైగా ఉన్నారు. వీరి మద్దతే ఎవరికి అధికారం వస్తుందో నిర్ణయిస్తుంది. 2020లో ముస్లిం ఓట్లలో 76% మహాఘట్ బంధన్‌కు రావడం గమనించదగ్గ అంశం. అగ్రకులాలు తక్కువ శాతంలో ఉన్నప్పటికీ రాజకీయంగా ప్రభావం చూపుతూనే ఉన్నాయి. పట్టణాల్లో ఎన్‌డీఏ పాలనపై కొంత సంతృప్తి ఉన్నా, గ్రామీణ ప్రాంతాల్లో అసంతృప్తి ఎక్కువగా ఉంది. వరదలు, వ్యవసాయ సమస్యలు, ఉపాధి కొరత కారణంగా రైతులు ప్రభుత్వంపై విసిగి పోయారు. మహిళల విషయంలో, మద్యం నిషేధం నితీష్‌కు మద్దతు తెచ్చినా, ఈసారి అది ఏవైపు వెళుతుందో స్పష్టంగా తెలియడం లేదు. బీజేపీ డిజిటల్ ప్రచారంలో ఆధిపత్యం సాధించింది. గ్రామ స్థాయి కార్యకర్తల బలమైన నెట్‌వర్క్ కూడా వీరికి అనుకూలం. ఆర్జేడీ ఈ విషయంలో వెనుకబడి ఉంది. జన సురాజ్ పట్టణ యువతలో డిజిటల్ మీడియాతో పాప్యులర్ అవుతున్నా, గ్రామీణ ఓటర్లపై దాని ప్రభావం పరిమితంగానే ఉంటుంది. బిహార్ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయ దిశను ప్రభావితం చేస్తాయి. ఎన్‌డీఏ గెలిస్తే బీజేపీ జాతీయ స్థాయిలో బలపడుతుంది. మహాఘట్‌బంధన్ విజయం సాధిస్తే ఈ కూటమికి ఊపు వస్తుంది. జన సురాజ్ పార్టీ గణనీయమైన సీట్లు గెలిస్తే, దేశవ్యాప్తంగా కొత్త రాజకీయ ధోరణులకు మార్గం ఏర్పడవచ్చు. బిహార్ ఎన్నికలు కేవలం స్థానిక శాసన సభ పోటీ కాదు. ఇవి దేశ రాజకీయ భవిష్యత్తు దిశను సూచించే కురుక్షేత్రం. అభివృద్ధి, ఉపాధి, మౌలిక సదుపాయాలు చర్చలో ఉన్నప్పటికీ, కుల రాజకీయాలే ఇంకా ప్రధాన ఆధారంగా నిలుస్తున్నాయి. ఎవరు గెలిచినా, బిహార్ ఈసారి కూడా దేశానికి అద్దం పట్టనుందనేది ఖాయం.

# తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం

'తోకలేని పిట్ట తొంభై ఆమడలు దూరం పోతుంది' అన్న సామెతను అక్షరాలా నిజం చేస్తూ అతి తక్కువ ధరకే సేవలం దిస్తున్న తపాలాకు, గ్రామీణ ప్రజలకు మధ్య అనుబంధం శతాబ్దాల నాటిది. ఐక్యరాజ్య సమితి చేపట్టిన తీర్మానాన్ని అనుసరించి ప్రతి సంవత్సరం అక్టోబర్ 9వ తేదీని అంతర్జాతీయ తపాలా దినోత్సవంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. చరిత్రను తిరిగి చూస్తే లోకి "మెసెంజర్ల" రూపంలో తపాలా సర్వీసులుండేవి. వీళ్లు నడిచి లేదా గుర్రాల మీద వెళ్లి రాత ప్రతుల్ని అటూ ఇటూ చేర వేసేవారు. 1600 – 1700 సంవత్సరాలలో అనేక దేశాల వారు జాతీయ తపాలా వ్యవస్థలను నెలకొల్పుకొని ఆయా దేశాల నడుమ తపాలా సౌకర్యాల్ని అందించు కునేందుకు "ద్వైపాక్షిక ఒప్పందాలు" చేసుకున్నారు. 1800 సంవత్సరం నాటికి ఇలా ద్వైపాక్షిక ఒప్పందాలు చేసుకున్నవారు భారీగా తేలారు. దీంతో అంతర్జాతీయ తపాలా పంపిణీ క్లిష్టంగా, అసంపూర్తిగా, అసమర్ధ వంతంగా మారి పోయింది. అమెరికాకు చెందిన పోస్ట్ మాస్టర్ జనరల్ మాంట్ గోమెరి బ్లెయిర్ 1863 లో 15 యూరోపియన్ దేశాలు, అమెరికన్ దేశాల ప్రతినిధులతో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేసాడు . ఈ సదస్సులో అంతర్జాతీయ పోస్టల్ సర్వీసులపై పరస్పర ఒప్పందాల కోసం ప్రతినిధులు అనేక సాధారణ సూత్రాలను వెల్లడించారు. కాని ఒక అంతర్జాతీయ ఒప్పందం మాత్రం కుదరలేదు. 1874 లో నార్త్ జర్మన్ కాన్ ఫెడరేషన్‌కు చెందిన ఓ సీనియర్ పోస్టల్ అధికారి హెయిన్ రిచ్ బనీ స్టీఫెన్ స్విట్జర్లాండ్ లోని బెర్నెలో 22 దేశాల ప్రతినిధులతో ఒక సదస్సు ఏర్పాటు చేశాడు. ఆ ఏడాది అక్టోబరు తొమ్మిదో తేదీన ప్రతినిధులు "బెర్నె ఒప్పందం"పై సంతకాలు చేసి జనరల్ పోస్టల్ యూనియన్ ను నెలకొల్పారు. ఈ యూనియన్ లో సభ్య దేశాలు క్రమంగా పెరుగుతూ వచ్చాయి. యూనియన్ పేరు 1878 లో "యూనివర్శల్ పోస్టల్ యూనియన్" గా మారింది. ఇది 1948 లో ఐక్య రాజ్య సమితికి ప్రత్యేక ఏజెన్సీగా రూపాంతరం చెందింది. 1969 లో అక్టోబరు 1 నుంచి నవంబరు 16 వ తేదీ వరకు జపాన్ టోక్యో లో 16 వ యూనివర్శల్ పోస్టల్ యూనియన్ కాంగ్రెస్‌ను నిర్వహించారు. ఈ కాన్ఫరెన్సులో ప్రతినిధులు అక్టోబరు 9 వ తేదీన "వరల్డ్ పోస్టల్ డే" ని నిర్వహించాలని తీర్మానించారు. అప్పటి నుండి, తపాలా సేవల యొక్క అవసరాన్ని గుర్తిస్తూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం అక్టోబరు 9 న ఈ ప్రపంచ తపాలా దినోత్సవమును జరుపు కుంటున్నారు. "దినాదినాభివృద్ధి చెంది, రోజువారీ ప్రజల జీవితాలు మరియు వ్యాపారాలలో తపాలాశాఖ పోషించే పాత్రను గూర్చి ప్రజల్లో అవగాహనను రేకెత్తించడం మరియు దేశాల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో తపాలా శాఖ ఔన్నత్యాన్ని తెల్పడం కోసం ఈ రోజును జరుపు కుంటారు. ఒక చిన్న పాయగా మొదలైన తపాలా విధానం తరువాత అన్ని దేశాలకు వేగంగా పాకి పోయింది. 1800 నాటికి ప్రపంచ తపాలా వ్యవస్థ ఏర్పడింది. కాగా 1837లో మన దేశంలో తపాలా వ్యవస్థ ప్రారంభమైంది. "భారత తపాలా శాఖ"ను అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం అక్టోబర్ 1,1854న ఏర్పాటు చేసింది. తపాలా బిళ్ళ (పోస్టల్ స్టాంప్) అప్పటి సింధ్ (ఇప్పటి పాకిస్తాన్) ప్రాంతంలో తొలుత వాడుకలోకి వచ్చింది. పోస్టల్ వ్యవస్థ సక్రమంగా ఏర్పాటు కాకముందే భారత్‌లో మొదటిసారి "వారెన్ హెస్టింగ్స్" కోల్‌కత కార్యాలయంలో 1774లో "మొదట తపాలా కార్యాలయాన్ని" తెరిచారు. ప్రపంచం లోని తపాలా శాఖలన్నింటిలో భారత తపాలా రారాజు లాంటిది. భారత దేశంలో మార్చి 31,2015 నాటికి 1,54,939 తపాలా కార్యాలయాలు ఉన్నాయి. ఇందులో 1,39,222(89.86%) గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నాయి. దేశానికి స్వాతంత్రం వచ్చినపుడు ఉన్న తపాలా కార్యాలయాలు 23,344 మాత్రమే. చిన్ననాటి నుండి పాఠశాల రోజుల్లో రాసిన హెడ్‌మాస్టర్‌కు సెలవు చీటీ నుంచి కాలేజీ రోజుల్లో ఖర్చుల కోసం తల్లిదండ్రులకు రాసే ఉత్తరం, స్నేహితులతో సత్సంబంధాలు పాదు కొల్పేందుకు, అనంతరం జీవితానికో అర్థం తెచ్చి పెట్టే ఉద్యోగం కోసం చేసే దరఖాస్తుకు అంటించే తపాలా బిళ్ళలు... ఇలా ఎన్నెన్నో విషయాలు జీవితాలతో ముడి వేసుకున్నాయి. ఉత్తరం అందుకోవడం, రహస్యంగా విప్పి చదువు కోవడం, ఎవరైనా వస్తుంటే దిండు కింద దాచుకోవడం ప్రేమికులకు ఖర్చులేని ఓ మధురానుభూతి. దూరంగా సైన్యంలోనో, మరో ఉద్యోగంలోనో ఉన్న భర్తో, కొడుకో ఉత్తరం రాస్తాడనీ, క్షేమ సమాచారం చెబుతాడనీ వీధి వంక చూస్తూ గడిపే కాలం ఇంకా మధురమైనది. తరతరాలుగా తమ జీవన ప్రవంతిలో ఈ తపాలా ఉత్తరం పట్ల తమకు గల మమకారాన్ని చిన్నా, పెద్దా తేడా లేకుండా స్త్రీ, పురుష భేదం పాటించకుండా ప్రతి ఒక్కరూ చాటుకున్నారు. అయితే సాంకేతికత అందుబాటులోకి రావడంతో ఉత్తరాలు రాసుకునే తరం అంతరించి పోయింది. ఇంటికి వచ్చిన ఉత్తరాలను పొడవాటి ఇనుప కమ్మీకి గుచ్చిఉంచడం. అవసర మైనపుడు మళ్లీ తీసి చదువు కోవడం రెండు మూడు దాశాబ్దాల క్రితం ప్రతి ఇంటా ఉండేది. ఆడపిల్ల చదివి ఊళ్లేలాలా ఉత్తరాలు చదువుకో గలదు చాలు అన్న కాలం కూడా అదే రోజులు మారి, కంప్యూటర్, మొబైల్ ఫోన్లు, అంతర్జాలం అందుబాటులోకి వచ్చిన నేటికాలంలో ఉత్తరాలు రాయటం దాదాపు లేదనే చెప్పాలి. ఇపుడు పోస్ట్ అంటే బ్యాంకు నుంచి, సెల్ ఫోన్ కంపెనీల నుంచీ వచ్చే పార్శిల్లు, బిల్లులు, డేటా వివరాలు మాత్రమే. కానీ ఆ రోజుల్లో చాలా తక్కువ ఖర్చుతో సమాచారాలు అందేవి. వందల, వేల మైళ్లు ప్రయాణం చేసి వచ్చే ఆ తోక లేని పిట్ట కోసం ఆతృతగా ఎదురు చూసి "పోస్ట్" అన్న కేక వినగానే ఉరుకులు, పరుగులతో అందుకునే ఉత్తరాల్లో ఎన్నో విశేషాలు , అనేక కమ్మని కబుర్లు, కెరీర్ కు బాటలు... మంచి ఉత్తరం అందుకున్నప్పుడు కలిగే సంతోషం అంతా ఇంతా కాదు. అలాగే మనియార్డర్లు.. సంతోషంతో పోస్ట్ మ్యాన్ కు ఈనాం ఇచ్చే ఆనవాయితీ నెలకొని పోయింది. గతంలో సమాచార మార్పిడికి, క్షేమ సమాచారము తెలుసు కునేందుకు పోస్టు కార్డే(ఉత్తరం) ప్రధాన ఆధారం. పేదల నుండి ధనికుల వరకు ఎక్కువగా దీనిపైనే ఆధార పడేవారు. సమాచార రంగంలో రానురాను విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఉత్తరం ప్రాధాన్యం తగ్గుతున్న నేపథ్యంలో మార్పులను అంది పుచ్చుకుంటూ మనుగడను కొనసాగిస్తూనే ప్రత్యేకతను నిలబెట్టు కుంటోంది భారత తపాలశాఖ. పావురాల ద్వారా బట్వాడా నుంచి.. స్పీడు పోస్టు.. ఈ–మెయిల్ ఇలా దూసుకెళ్తున్న భారత తపాలా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయిలో కీర్తిని మూట గట్టుకుంది. ఉత్తర ప్రత్యుత్తరాల వారధులుగా అశేష సేవలందిస్తున్న ఈ విభాగం ప్రస్థానం "ఇంతింతై వటుడింతై" అన్నట్లు సాగింది. ప్రయివేటు రంగం నుంచి వచ్చిన పోటీని తట్టుకొని నిలబడుతోంది. రెండో అతి పెద్ద వ్యవస్థ తపాలశాఖ గతంలో ఉత్తరాలు బట్వాడాకే పరిమితం కాగా కాలక్రమంలో అనేక సేవల్లోకి మారింది. ప్రస్తుతం దేశంలో సుమారు ఆరు లక్షల మంది తపాలా సిబ్బంది 1.10 లక్షల కార్యాలయాలతో సేవలందిస్తోంది. దేశంలో రైల్వే తర్వాత ఇదే అతి పెద్ద వ్యవస్థ. స్పీడు పోస్టు కోసం మనదేశంలో 180 కేంద్రాలున్నా యి. 100కు పైగా దేశాలకు ఈ సౌకర్యం ఉంది. బంగారు నాణాలు, ఫారెన్ ఎక్ఛేంజ్ కరెన్సీ మార్చుకోవడం లాంటి అనేక సౌకర్యాలు అందిస్తుంది. బిల్ మెయిల్ సర్వీసు. పెద్ద పెద్ద సంస్థలు, ఫ్యాక్టరీలు తమ సంస్థ ఆర్థిక నివేదికలు, బిల్లులు, ఇతరత్రా చేరవేత, గ్రామీణ మార్కెటింగ్ విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టిన మేఘదూత్ పోస్టుకార్డు, మరో ఎక్స్‌ప్రెస్ పార్సిల్ పోస్టు..2006లో ఇన్‌స్టెంట్ మనీ ఆర్డర్ సర్వీసు ఇలా సౌకర్యాలను మెరుగు పరుస్తోంది. కాలగమ నంలో వచ్చిన మార్పులు దీనిపై పెను ప్రభావం చూపాయి . సెల్ ఫోన్లూ, కంప్యూటర్లూ, ఇతర సాంకేతిక సాధనాలు అందుబాటులోకి వచ్చాక కార్డు అవసరం తగ్గి, ఇ–మెయి ల్స్ చాలా వరకు ప్రస్తుతం పోస్టుకార్డు పాత్రను పోషిస్తున్నాయి. కొన్ని ప్రదేశాల్లో మాత్రం ఇప్పటికీ పోస్టుకార్డునే వినియోగిస్తున్నారు.

# సీమ జీవనాడి... హంద్రీనీవా!

ఎన్ని సిరులున్నా అసలు సిరి జలసిరి అని నిరూపించిన జననేత ఏపీ సీఎం చంద్రబాబు. హంద్రీనీవా ద్వారా కృష్ణమ్మను రాయలసీమకు తరలించి నీటి జాడలేని ప్రాంతాల్లో జలసిరులు కురిపించి సాగు, తాగునీటి అవసరాలు తీరుస్తున్న జల ప్రదాతగా నిలుస్తున్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి పథకాన్ని 3850 క్యూసె క్కుల సామర్థ్యంతో 40 టీఎంసీల కృష్ణా నదీ వరద జలాలను వినియోగించుకోవటం ద్వారా ఉమ్మడి కర్నూ లు, అనంతపురం, చిత్తూరు జిల్లాలలో 6.025 లక్షల ఎకరాలకు సాగునీరు, 414 గ్రామాలలోని 33 లక్షల జనాభాకు తాగునీరు అందించాలని సంకల్పించారు. ఆరు లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న హంద్రీనీవా ప్రాజెక్టు పూర్తికి తెలుగుదేశం ప్రభుత్వం రూ.4,182 కోట్లు ఖర్చు చేయగా జగన్ ప్రభుత్వం అయిదేళ్లలో కేవలం రూ.515 కోట్లు మాత్రమే ఖర్చు చేసింది. తెలుగుదేశం హయాంలో మొదటి ఫేజ్ 84శాతం పూర్తయింది. మిగిలిన పనులు 2020 జూన్ నాటికే పూర్తి చేస్తామన్నగత ప్రభుత్వం పూర్తి చేయలేదు. 2.5లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్న గాలేరు–నగరి మొదటి ఫేజ్ పనులు కూడా ప్రభుత్వం 84 శాతం పూర్తి చేసింది. మిగిలిన పనులు జగన్ పూర్తి చేసి 2020లో ప్రారంభిస్తామన్నారు. అదీ చేయలేదు. 42వేల ఎకరాల ఆయకట్టు ఉన్న పెన్నా అహోబిలం బ్యాలెన్స్ రిజర్వాయరు రెండో ఫేజ్‌పై తెలుగుదేశం ప్రభుత్వం రూ.411కోట్లు ఖర్చు చేస్తే, జగన్ ప్రభుత్వం రూ.42 కోట్లు ఖర్చు చేసింది. 2020 నాటికి పనులు పూర్తి చేస్తామన్న హామీనీ నిలబెట్టుకోలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అప్పటికే ఉన్న మోటర్లను పూర్తి సామర్థ్యంతో వినియోగించడం ద్వారా హంద్రీనీవా మెయిన్ కెనాల్ లో పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయడానికి సీఎం చంద్రబాబు వరుస సమీక్షలు చేసి పనులు పరుగులు పెట్టించారు. మెయిన్ కెనాల్ పుంగనూరు బ్రాంచ్, కుప్పం బ్రాంచ్ కెనాల్స్‌లో మిగిలిన పనులు విస్తరణ, లైనింగ్ చేపట్టడానికి రూ 2,629 కోట్లకు డిసెంబర్ 2024 పరిపాలన ఆమోదం ఇవ్వడం జరిగింది. ఆ పనులను 2025 ఏప్రిల్ మొదటి వారంలో ప్రారంభించి నాలుగు నెలల్లో రికార్డు సమయంలో పూర్తి చేశారు. కాలువ సామర్థ్యం పెరిగి మల్యాల నుంచి 738 కి.మీ దూరంలో ఉన్న పరమ సముద్రం ట్యాంకుకు నీటిని తరలించారు. 24 గంటల్లో 3,000 మంది కార్మికులు, అత్యాధునిక యంత్ర సామాగ్రి ఉపయోగించి 79,438 చదరపు మీటర్ల కాంక్రీట్ లైనింగ్ 4.5 కి,మీ పొడవు పూర్తి చేసి రికార్డు సృష్టించింది ప్రభుత్వం. 2025–26 బడ్జెట్‌లో అత్యధికంగా రూ 3,243.59 కోట్లు హంద్రీనీవాకి కేటాయించడం ద్వారా సీమ అభివృద్ధి పట్ల తమ నిబద్ధతను నిరూపించారు చంద్రబాబు. ఫేజ్ 1 హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు చేయడం ద్వారా కాలువ సామర్థ్యాన్ని 2,200 క్యూసెక్కుల నుండి 3,850 క్యూసెక్కులకు పెంచడం ద్వారా నెలకు సుమారు 10 టీఎంసీల నీటిని తీసుకొనే సౌలభ్యం ఏర్పడింది. అట్లాగే పేజ్ 2 హంద్రీనీవా ప్రధాన కాలువను లైనింగ్ చేయడం ద్వారా కాలువ సామర్థ్యాన్ని 1,200 క్యూసెక్కుల నుండి 2,200 క్యూసెక్కులకు పెంచుతున్నారు. కాలువ సామర్థ్యం పెంచడం ద్వారా నెలకు సుమారు 5.70 టీఎంసీల నీటిని తీసుకోవచ్చు. ప్రస్తుతం నెలకు 3.11 టీఎంసీలు, అదనంగా 2,59 టీఎంసీలు. చంద్రబాబు 2025 జూలై 17న మల్యాల వద్ద ప్రధాన కాలువలో నీటిని విడుదల చేశారు. 2025 ఆగస్టు 30న కుప్పం బ్రాంచ్ కెనాల్ చివరి భాగాన పరమ సముద్రం ట్యాంక్ వద్ద జలహారతి ఇచ్చారు. హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువ కింద మొత్తం 15,261 %వీజఖీ% నేటి సామర్థ్యం కలిగిన 498 %వీ×% ట్యాంకులను నింపాలని ప్రతిపాదించారు. ఇందులో 61 ట్యాంకులను పూర్తిగా నింపడం జరిగింది. 138 ట్యాంకులు పాక్షికంగా నిండాయి. 16 నెలల కూటమి పాలనలో, హంద్రీనీవా ద్వారా కుప్పం ప్రాంత రైతులకు నీరు అందించడం ద్వారా దశాబ్దాల నాటి కుప్పం రైతుల కల నెరవేరింది. హంద్రీనీవా పథకానికి ఎన్టీఆర్ శంకుస్థాపన చేస్తే దాన్ని పూర్తి చేసే అదృష్టం చంద్రబాబుకే దక్కిందని చెప్పాలి.

# రా'బంధు'లతో జాగ్రత్త!

సొంత పెదనాన్న లైంగిక వేధింపులు భరించలేక ఇటీవల ఓ ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్నది. హైదరాబాద్‌లో జరిగిన ఈ ఘటన.. పరిచయస్తులు, దగ్గరి బంధువుల నుంచి కూడా మహిళలకు రక్షణ లేదనే విషయాన్ని మరోసారి రుజువు చేసింది. బయటివారికంటే పరిచయస్తులు, బంధువుల నుంచే బాలికలకు ఎక్కువగా ముప్పు పొంచి ఉన్నట్టు ఈ ఘటన నిరూపిస్తున్నది. పాఠశాలలు, కాలేజీలు, ఆఫీసుల్లోనే కాదు.. సొంత ఇండ్లలో సైతం బాలికలు, మహిళలు లైంగిక వేధింపులకు గురవుతుండడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నది. లైంగిక వేధింపులపై నమోదవుతున్న కేసుల్లో.. ఎనభైశాతానికి పైగా కేసులు ఇలాంటివే ఉండటం సమాజంలో పేరుకుపోయిన మానసిక రుగ్మతను తెలియజేస్తున్నది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) నివేదిక ప్రకారం భారతదేశంలో లైంగిక వేధింపుల కేసుల్లో చాలావరకు నిందితులు బాధితులకు తెలిసినవారే అయి ఉంటున్నారు. దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది లైంగిక వేధింపులకు సంబంధించి సుమారు ముప్ఫయి వేల కేసులు నమోదవుతుంటే.. ఇందులో ఎనభై శాతానికి పైగా కేసుల్లో పరిచయస్తులు, బంధువులే నిందితులుగా ఉండడం గమనార్హం. బాలికలపై జరిగే లైంగిక వేధింపుల్లోనైతే తొంభై శాతానికి కంటే ఎక్కువ మంది నిందితులు వారికి తెలిసిన, నమ్మకమున్న వ్యక్తులే. అందులోనూ 30–40 శాతం మంది కుటుంబసభ్యులే (తండ్రులు, సోదరులు, మామలు, పెదనాన్నలు, కజిన్స్) ఉంటున్నారు. ఈ గణాం కాలు బాలికలకు ఆప్తుల నుంచి పొంచి ఉన్న ప్రమాదతీవ్రతను తెలియజేస్తున్నాయి. లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షించడానికి తల్లిదండ్రులు అనేక జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరమున్నది. ముందుగా గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వారికి నేర్పించాలి. ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే భయం లేకుండా తల్లి దండ్రుల వద్ద చెప్పు కునే స్వేచ్ఛావాతావరణం కల్పించాలి. అపరిచితులతో మాట్లాడ డం, వారి నుంచి బహుమతులు తీసుకునే విషయాలపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలి. సోషల్ మీడియా, ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తలు, ఆన్‌లైన్ వేధింపుల గురించీ తెలియజేయాలి. లైంగిక వేధింపుల నివారణకు ప్రభుత్వాలు నిర్భయ వంటి అనేక కఠిన చట్టాలు అమలు చేస్తున్నాయి. బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా.. పోక్సో వంటి చట్టాలు ఉన్నాయి. అయితే గత కొన్నేండ్ల డేటా చూస్తే మాత్రం కేసుల నమోదులో ఎలాంటి తగ్గుదల కనిపించడం లేదు. 2020లో 28,046 లైంగిక వేధింపుల కేసులు నమోదైతే, 2021లో ఇది 31,677 కేసులకు పెరిగింది. 2022లో 31,982 కేసులు నమోదయ్యాయి. 2023తో పోల్చుకుంటే 2024లో కేసుల్లో 4.8 శాతం పెరుగుదల కనిపించింది. 2025 జనవరి డేటా ఇంకా విడుదల కాకపోయినా.. ఇప్పటికే 25 వేలకు పైగా కేసులు నమోదైనట్టు ఒక అంచనా. తెలంగాణలోనూ 2023లో 817 లైంగిక వేధిం పుల కేసులు నమోదు కాగా, 2024, 2025ల్లోనూ ఈ కేసుల్లో పెరుగుదల కనిపించింది. మరోవైపు దేశవ్యాప్తంగా ఇదే స్థాయిలో లైంగిక వేధిం పుల ఘటనలు వెలుగుచూడడం లేదనే చర్చ జరుగుతున్నది. వేధింపులకు గురైన బాధితురాలినే తప్పుపట్టే ధోరణిలో సమాజం వ్యవహరిస్తుండడంతో.. పరువు పోతుందనే భయంతో చాలామంది ఫిర్యాదు చేయడానికే వెనుకాడుతున్నారు. ముఖ్యంగా దగ్గరి బంధువులే వేధింపులకు పాల్పడినప్పుడు కుటుంబ పరువు పోతుందని, బంధుత్వాలు చెడిపోతాయనే భయంతో చాలా మంది ఫిర్యాదు చేయకుండా మౌనం వహిస్తున్నారు. కేసుల విచారణలో జాప్యం, నేర నిరూపణ తక్కువ స్థాయిలో ఉండడంతో చట్టాల పట్ల నేరస్తుల్లోనూ భయం కనిపించడం లేదు. 2024లో లైంగిక దాడుల్లో కేసుల్లో కన్విక్షన్ రేటు 28 శాతం మాత్రమే. ఎక్కువ కేసులు పెండింగులో ఉన్నాయి. మరోవైపు పోర్న్ వీడియోలు ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా అందుబాటులో ఉండడం కూడా లైంగిక వేధింపుల ఘటనలు పెరగడానికి పరోక్షంగా దోహదపడుతున్నాయని అనేక అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. లైంగిక వేధింపులను కేవలం చట్టపరమైన సమస్యగా మాత్రమే చూడొద్దు. ఇది సమాజంలో పాతుకుపోయిన ఒక మానసిక రుగ్మత. లైంగిక వేధింపుల కేసులను నివారించాలంటే ఒకవైపు కఠిన చట్టాలను అమలుచేస్తూనే.. బాధితులకు సకాలంలో న్యాయం జరిగేలా చూడాలి. అంతేకాకుండా సమాజంలోనూ మార్పు తీసుకురావాల్సిన చర్యలు చేపట్టాల్సి ఉన్నది. బాధితుల ఆత్మహత్యలు నివారించాలంటే.. మానసిక, న్యాయ సహాయం అందించే వ్యవస్థలను కూడా బలోపేతం చేయాలి.

# ఆరేళ్ల తర్వాత వ్యవసాయ వర్సిటీకి ఆర్టీసీ బస్సులు పునఃప్రారంభం






**రాజేంద్రనగర్,అక్టోబర్08(సూర్యరేఖ)**రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిపాలన భవనం, కళాశాల,వివిధ కేంద్ర పరిశోధన సంస్థలలో పనిచేసే బోధన,బోధ నేతర సిబ్బంది,విద్యార్థులు ఈ సంస్థలని సందర్శించే రైతులతోపాటు సమీప కాలనీలు ప్రేమావతిపేట బుద్వేల్ తదితర ప్రాంతాల ప్రజలకి 60 ఏళ్లుగా అందుబాటులో ఉన్న ఆర్టీసీ బస్సులను 2019 నాటి వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు అర్ధాంతరంగా నిలిపివేశారు. దానితో నాటి నుంచి సిబ్బంది విద్యార్థులు రైతులు ప్రజలు రవాణా పరంగా తీవ్ర అసౌకర్యానికి గురి అవుతూ వచ్చారు.ఈ నేపథ్యంలో గత ఏడాది అక్టోబర్ లో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతిగా బాధ్యతలు స్వీకరించిన ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టారు.బస్సుల పునరుద్ధరణ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నాటి వైస్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ దృష్టికి తీసుకొచ్చారు లేఖలు రాశారు.ఉపకులపతి వినతికి స్పందించిన ఆర్టీసీ అధికారులు గత ఆరు నెలలుగా ట్రాఫిక్ సర్వే నిర్వహించారు. దసరా కానుకగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బస్సులు పునః ప్రారంభించనున్నట్లుగా ఆర్టీసీ అక్టోబర్ 1వ తేదీన అధికారిక సమాచారాన్ని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులకు అందించింది. ఆమేరకు బుధవారం రాజేంద్రనగర్ లోని కళాశాల వద్ద బస్సు సర్వీసులను ఉపకులపతి అల్దాస్ జానయ్య,ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.రాజశేఖర్ లు లాంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ విశ్వవిద్యాలయ,ఆర్టీసీ ఉన్నత అధికారులు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.ఈ సర్వీసుల్ని ప్రారంభించినందుకు ఆర్టీసీ నాటి వీసీ,ఎండీ సజ్జనార్ కి అలాగే ఆర్టీసీ వీసీ,ఎండీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి వై. నాగిరెడ్డికి ఉపకులపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత కొన్నేళ్లుగా బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల సిబ్బంది,విద్యార్థులు,ప్రజలు సుమారు రెండు కిలోమీటర్లు కాలినడకన కార్యాలయాలకు కళాశాలకి రావాల్సి వచ్చేదని జానయ్య అన్నారు. ఈ బస్సు సౌకర్యం పునః ప్రారంభం వల్ల 80 శాతం ఉన్న మహిళ విద్యార్థులు, మహిళా సిబ్బందికి మహాలక్ష్మి పథకం ప్రయోజనాలు పొందే అవకాశం కలిగిందని జానయ్య హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో ఉన్న కళాశాలలు, పరిశోధన సంస్థలకు కూడా సమీప ప్రాంతాల నుండి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉపకులపతి జానయ్య ఆర్టీసీ వీసీ,ఎండీ వై.నాగిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.తద్వారా రైతులు విద్యార్థులు,సిబ్బంది ఆయా కళాశాలలు,పరిశోధన సంస్థలకి వచ్చి వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుందని జానయ్య వివరించారు.

# కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు బీఆర్ఎస్ బాకీ కార్డు ఉద్యమం

**మల్లాపూర్ లో ఇంటింటా తిరిగి బాకీ కార్డు పంపిణీ చేసిన ఎమ్మెల్యే..**

**ఏ వర్గానికి కాంగ్రెస్ ఎంత బాకీ ఉందో ఇంటింటికి ఈ కార్డుతో ప్రజలకు వివరిద్దాం..**

**రాబోయే స్థానిక సంస్థల,జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుదాం..**

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**








**ఉప్పల్,అక్టోబర్ 08(సూర్యరేఖ)** మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు హామీల పేరుతో బాకీ పడ్డ మొత్తాన్ని తక్షణం చెల్లించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి డిమాండ్ చేశారు.బుధవారం మల్లాపూర్ లో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి ఇంటింటికి బీఆర్ఎస్ బాకీ కార్డు పంపిణీ చేశారు.ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...వివిధ హామీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను నెరవేర్చకుండా ప్రజలకు లక్షలాది రూపాయలను బాకీపడ్డారని అవన్నీ చెల్లించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.రైతు బంధు మొదలుకొని మహిళలకు యువతులకు, వృద్ధులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలకు,తులం బంగారం ఎప్పుడు ఇస్తారని ఆయన ప్రశ్నించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి పూర్తిగా అమలు చేయలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికలు జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం ప్రజలు చెబుతారని ఆయన పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నట్లు కాంగ్రెస్ మంత్రులు ప్రకటించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత రాజిరెడ్డి,ని పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**నిజాంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** గత 15 రోజుల నుండి తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న నిజాంపేట మండలం కల్వకుంట గ్రామానికి చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కలచ్చుగారి రాజిరెడ్డి,ని బుధవారం హైదరాబాద్ అల్వాల్ లోని ఆయన నివాసానికి మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు వెళ్లి రాజిరెడ్డి,ని పరామర్శించి ఆరోగ్య యోగక్షేమాలు తెలుసుకున్నారు.ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ఏదైనా సమస్య ఉన్నట్లయితే నా దృష్టికి తీసుకురావాలని రాజిరెడ్డి,కి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట మండల మాజీ సెక్రటరీ సాంబయ్య,శ్రీనివాస్ రోషన్,తదితరులు పాల్గొన్నారు.



## కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,అక్టోబర్08(సూర్యరేఖ)**ఉప్పల్ మండలానికి చెందిన 224 కళ్యాణ లక్ష్మి,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.మల్లాపూర్ వివిఆర్ గార్డెన్ లో ఉప్పల్ తాహసిల్దార్ వాణిరెడ్డి అధ్యక్షతన పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ ద్వారా పేదింటి వారికి ఆర్థిక సహాయంగా దోహదపడుతుంది,ప్రతి ఒక్క లబ్ధిదారులు తీసుకున్న చెక్కులను వెంటనే అకౌంట్ లో డిపాజిట్ చేసుకోవాలని అన్నారు.కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం కోసం లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న వారికి ఆలస్యం కాకుండా మంజూరు చేయాలని అధికారులకు సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మితో పథకంతో పాటు తులం బంగారం ఇస్తానని హామీ ఇచ్చిన ఇంతవరకు అమలు చేయడం ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకా నగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్,నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్,హెచ్ బికాలనీ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తహసిల్దార్..



**నిజాంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** మండల పరిధిలోని తిప్పనగుల్ల గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాహసిల్దార్ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలని దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ప్రభుత్వం వరి ధాన్యానికి ఏ గ్రేడ్ ధర రూ.2,389,బి గ్రేడ్ ధర రూ.2,369,కేటాయించడం జరిగిందని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎంఅశోక్,కార్యదర్శి శ్యామల, సెంటర్ నిర్వాహకులు మమత,లావణ్య,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాల కేటాయింపులకు నోటిఫికేషన్ విడుదల...

రామాయంపేట ఎక్సైజ్ సీఐ నరేందర్ రెడ్డి






**నిజాంపేట,అక్టోబర్08 (సూర్యరేఖ)** రామాయం పేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని (15) రిటైల్ మద్యం దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ జారీ చేయబడింది.ఆసక్తికల అభ్యర్థులు లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకోవాలని రామాయం పేట ఎక్సైజ్ సీఐ నరేందర్‌రెడ్డి తెలిపారు.ముఖ్య వివరాలు దుకాణాల సంఖ్య15,లైసెన్స్ వ్యవధి 1-12-2025 నుండి 30-11-2027 వరకు 21 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న ఎవరైనా తిరిగి చెల్లించబడని దరఖాస్తు రుసుముగా రూ.3 లక్షలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులు చేయడానికి చివరి తేదీ ఈనెల 18వ తేదీ సంబంధిత మెదక్ డిపో కార్యాలయం మరియు కమిషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయం హైదరాబాద్‌లో దరఖాస్తులు స్వీకరించబడితని తెలిపారు.పూర్తి వివరాల కోసం రామాయంపేట ఎక్సైజ్ స్టేషన్ ను సంప్రదించాలన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కల గకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు..**

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**





**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ స్పష్టం చేశారు.ఈ సారి వరి కొనుగోళ్ల ప్రక్రియలో ఎవరైనా బాధ్యతారహితంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయ మీటింగ్ హాల్ లో జిల్లా పౌర సరఫరాశాఖ -సంస్థ ఆధ్వర్యంలో 2025-26 వానాకాలం (ఖరీఫ్)వరి ధాన్యం కొనుగోలుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈఖరీఫ్ సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించింది వ్యవసాయశాఖ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ,ఫ్యాక్స్ పోలీసు ఆర్టీఓ,మార్కెటింగ్, మెప్మా అధికారులు సమన్వయంతో ఎవరికి అప్పగించిన బాధ్యతలను వారు నిబంధనల మేరకు సక్రమంగా నిర్వహించాలని ఆమె సూచించారు. అయితే సమావేశాల్లో చర్చించేది వేరు.క్షేత్ర స్థాయిలో జరిగేది వేరు అని ఈసారి మాత్రం గత సీజన్ లో జరిగిన పొరపాట్లన్ కృబ్!కు తావు ఇవ్వకుండా అధికారులంతా జాగ్రత్తగా ఉండి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జిల్లాలో సజావుగా కొనసాగించాలన్నారు.గత సీజన్,లో రూ.460కోట్ల వరిధాన్యాన్ని జిల్లా రైతుల నుంచి ప్రభుత్వం కొనుగోలు చేయడం జరిగిందని,ఈ సీజన్లో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఆమె చెప్పారు.కొనుగోళ్లలో నిబంధనలు పాటించక పోతే శాఖా పరమైన చర్యలు ఉంటాయని పునరుద్ఘాటించారు.జిల్లాలోని అన్ని కేంద్రాలపై డిఆర్డిఏ,డిసిఓ పర్యవేక్షణ ఉండాలన్నారు. మండల మానిటరింగ్ కమిటీ రోజూ కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలన్నారు.ఎన్నికల బాధ్యతలు లేని అధికారులంతా కొనుగోలు కేంద్రాలను పరిశీలించాల్సిందేనని కలెక్టర్ తేల్చి చెప్పారు.ఖరీఫ్ సీజన్లో ముందస్తు ప్రణాళిక ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల ఏర్పాటు నిర్వహణ సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లాలో ఈసారి ఐకెపి ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీలు,తదితర సంస్థల ద్వారా 110వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం జరుగుతుందనీ అందు కోసం జిల్లాస్థాయి దాన్యం కొనుగోళ్ల కేంద్రాల కమిటీ ద్వారా ప్రభుత్వం సూచించిన ప్రకారం ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ధాన్యం సేకరణ వివరాలను వ్యవసాయ శాఖ ద్వార స్వీకరించి కేంద్రాలకు వచ్చే దాన్యం పూర్తి వివరాలు డాటాఎంట్రీలో పొందుపరచాలన్నారు. కొనుగోలు రవాణా డ్రైమిషన్ ప్యాడి క్లీనర్స్ వేయింగ్ మిషన్స్, మ్యాచ్చర్స్ ఆటోమేటిక్ జాలి మిషన్లు,ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కేంద్రాలలో గన్ని సంచులు అవసరానికి అనుగుణంగా ముందస్తుగా సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు సెంటర్లో కనీస వసతులైన మంచినీరు, టెంట్,ఫస్ట్ ఎయిడ్ కిట్స్ అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.ప్యాడి సెంటర్లను ఎత్తైన ప్రాంతాల్లో ఏర్పాటు చేసి శుభ్రంగా ఉండేలా చూడాలన్నారు.ట్యాబ్ ఎంట్రీ ప్రతిరోజు చేయాలన్నారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే రైస్ మిల్లులకు పంపే విధంగా ప్రణాళిక ప్రకారం లారీలను,హమాలీలను సిద్ధంగా ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని,కొనుగోళ్లకు సంబంధించి దాన్యం డబ్బులను రైతుల ఖాతాలలో వెంటనే జమ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని, కేంద్రాలలో నిబంధనల ప్రకారం అన్నిసౌకర్యాలు కల్పించడం కోసం అన్నిశాఖల సమన్వయంతో ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని కలెక్టర్ తెలిపారు.సదస్సులో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను మాట్లాడుతూ..ఈ నెల రెండో వారంలో జిల్లాలో వరి కొనుగోళ్లు ప్రారంభం అయ్యే అవకాశం ఉందని వ్యవసాయశాఖ ఇచ్చిన నివేదికను బట్టి తెలిసిందని అంతలోపు కేంద్రాల ఏర్పాటు,వసతి సౌకర్యాలు, గన్నీ సంచుల నిల్వ,అందుబాటులో టార్పాలిన్లు ఉంచుకోవాలన్నారు.వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత కొనుగోలు కేంద్రాల నిర్వాహకులదే అన్నారు.గత సీజన్ లో జిల్లాలో 190 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఈ ఖరీఫ్ సీజన్ లో 312 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చేఅవకాశం ఉందని,వ్యవసాయ శాఖ అంచనా వేసిందని ఆయన తెలిపారు.గత సీజన్ కంటే అదనంగా 112 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే ఆస్కారం ఉందన్నారు.కేంద్రాల నుంచి ధాన్యం బస్తాల నుంచి రైస్ మిల్లులకు చేరవేసేందుకు ఈ సారి ముగ్గురు కాంట్రాక్టర్లు 60 చొప్పున లారీలను అందుబాటులో ఉంచుతారని,ముందుగానే లారీల లిస్టు ఇస్తే ఆర్టీవో అధికారులతో పరిశీలింప చేయిస్తామని ఆయన చెప్పారు.కొనుగోళ్లలో ముఖ్య భూమిక పోషించే ఏఈఓలు తమ తమ పరిధిలో హార్వెస్టర్లతో ఒక సమావేశం నిర్వహించి ఏప్రాంతంలో వరి కోతకు వచ్చిందనే వివరాలు తెలుసుకుంటే సమస్య ఉండదని అదనపు కలెక్టర్ సూచించారు. మొత్తానికి రైతు కొనుగోలు కేంద్రానికి వచ్చి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం విక్రయించి,రైతు ఖాతాలో డబ్బు జమ చేసే ప్రక్రియను సజావుగా కొనసాగించేలా అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,డిప్యూటీ కలెక్టర్ శ్రీరామ్ ఆదిత్య ఆర్డీవోరామచందర్ నాయక్ డిఆర్డిఓ మొగులప్ప డీఎస్పీ నల్లపు లింగయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్ జిల్లా పౌర సరఫరాల అధికారి బాల్ రాజ్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ సైదులు ఆర్టీవో మేఘా గాంధీ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలామణి డీసీఓ సంబంధిత అధికారులు,రైస్ మిల్లర్లు ఐకెపి మెప్మా,ప్యాక్స్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ నగర్ కాలనీలో గుంతలు పడ్డ రోడ్లను బాగుచెయ్యరా.!





**నవీన్ కుమార్ ముదిరాజ్**

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్08(సూర్యరేఖ)** గుడిమల్కాపూర్ డివిజన్ మహేష్ నగర్ కాలనీలో రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ కుమార్ ముదిరాజ్ ఆందోళన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో నవీన్ కుమార్ ముదిరాజ్ మాట్లాడుతూ... మంచిగా ఉన్న రోడ్లు తవ్వి పైపులైన్లు వేసి ఆరు నెలలు గడిచినా అధికారులతో ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకోవాదం లేదన్నారు. కొన్ని ప్రాంతల్లో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.ముక్యంగా వర్షాలు పడిన సమయంలో ఎక్కడ గోతులున్నాయో తెలియని పరిస్థితులు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఏప్రమాదాన్ని గురిఅవుతారోననే భయం తల్లి దండ్రులను వెంటాడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు.అయినా గుంతలు పడిన రహదారులకు మరమ్మతులు చేసే విషయంలో అధికార యంత్రాంగం తీరు విమర్శలకు దారితీస్తోందన్నారు.ఆ రోడ్లపై వాహనాలు నడపాలంటే భయపడేపరిస్థితి నెలకొందన్నారు. డ్రైనేజీ,తాగునీటి పైపులు వేసేందుకు తవ్విన రహదారులు ప్యాచ్ వర్కులకు నోచుకోక పోవటంతో గుంతలు పడి ప్రమాదాలు జరుగున్నాయన్నారు.రోడ్డు మరమ్మతులు చేయటంలో ఎందుకీ నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారులు మరమ్మతులు చేసేలా చూడాలని నవీన్ కుమార్ ముదిరాజ్ కోరారు.




## నిజాంపేటలో కేంద్ర బృందం పర్యటన..

**భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు,బ్రిడ్జిలను పరిశీలించిన కేంద్ర బృందం సభ్యులు..**




**నిజాంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో బుధవారం కేంద్ర బృందం సభ్యుల పర్యటించారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లతో పాటు నందిగామ 765 డిజి బ్రిడ్జి,ని అలాగే నిజాంపేట మాల్క చెరువు వద్ద ఉన్నటువంటి బ్రిడ్జి పూర్తిగా దెబ్బతినడం వల్ల వాటిని కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు.భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న బ్రిడ్జి వివరాలను ఫోటో రూపంలో ఆర్అండ్ బి అధికారులు బృందం సభ్యులకు చూపించారు.భారీ వర్షాలకు నిజాంపేట మండలానికి సంబంధించి ఆస్తి నష్టాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అవిష్ సంగ్యన్ బృందం సభ్యులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డీవో రమాదేవి తాహసిల్దార్ శ్రీనివాస్,వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి,ఆర్ఐ ప్రీతి,ఇమాద్,మెదక్ విద్యుత్ డివిజన్ఎస్సీ టీఈ ఏడి ఏఈ,లు ఆర్అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు కాసర్ల స్వామి..



**కామారెడ్డి అక్టోబర్ 08(సూర్యరేఖ)** కామారెడ్డి పట్టణానికి చెందిన శ్రీకాంత్ వరలక్ష్మి కుమార్తె సాయి ప్రసన్న నిశ్చితార్థం పృథ్వీరాజ్,తో బుధవారం ఘనంగా జరిగింది.నిశ్చితార్థం కార్యక్రమానికి భారత రాష్ట్ర సమితి జిల్లా నాయకుడు కాసర్ల స్వామి,మాజీ కౌన్సిలర్ కాసర్ల స్వామి గోదావరి తోపాటు జనసేన నాయకుడు నక్క మల్లేశం డాక్టర్ గిరెడ్డి రవీందర్ రెడ్డి ఐస్పెషలిస్ట్ గిరెడ్డి అనూష,తో పాటు బంధుమిత్రులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు అధికారులు నిర్లక్ష్యం వహించరాదు..

**జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్**



**సంగారెడ్డి జిల్లా,నాగల్ గిద్ద,అక్టోబర్08(సూర్యరేఖ)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారులు నిర్లక్ష్యం వహించరాదని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు.బుధవారం.నాగల్ గిద్ద మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించి మండల అధికారులతో సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ... ఎన్నికల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూసుకోవాడంతోపాటు ఎన్నికకు సంబంధించి ఫిర్యాదులు వస్తే వెంబడే పరిష్కరించాలన్నారు. స్థానిక ఎన్నికల అధికారులను ఆదేశించారు.ఆయన వెంట తాహసిల్దార్ శివకృష్ణ ఎంపీడీవో మహేశ్వరరావు,రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సూర్య
గురువారం 9 అక్టోబర్ 2025

## జంగి కే గ్రామంలో కాంగ్రెస్ పార్టీని విడిచిన సంగారెడ్డి పటేల్




**అందోల్,అక్టోబర్08(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం జంగి కే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగారెడ్డి పటేల్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్,ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం తీసుకున్నాడు.ఈ సందర్భంగా సంగారెడ్డి మాట్లాడుతూ... ఎంతో కష్టపడి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించిన కార్యకర్తలను పట్టించుకోవటం వల్లనే పార్టీ విఫలం అయిందని,కొంత మంది రాజకీయ నాయకులు తమ స్వర్ధం కోసం చేస్తున్న పనులు నచ్చక పార్టీని విడుతున్నట్లు సంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ పార్టీలో కార్యకర్త బతుకులు మార్చిన గొప్ప నాయకుడు కెసిఆర్ అని,వారీ పాలనలోనే అన్ని సంక్షేమ పథకాలు రైతుబంధు, రైతు బీమా,కళ్యాణ ఇలాంటి ఎన్నో బృహత్తరమైన కార్యక్రమాలు చేపట్టిన ఏకైక నాయుడు కేసీఆర్ అని కొనియాడారు.వచ్చే లోకల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను కంకణం కట్టుకొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి కాంగ్రెస్ కు చరమగీతం పాడి కార్యకర్తల సత్తా చూపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక..



**రామాయంపేట,అక్టోబర్ 08(సూర్యరేఖ)** అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ.రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా చిర్ర సత్యనారాయణ కోశాధికారిగా కట్ట ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం,సహాయ కార్యదర్శులుగా రామారపు యాదగిరి,కుస్తీ నారాయణ,ముఖ్య సలహాదారులుగా పాతూరి రమేష్ గౌడ్,ఉడెం దేవరాజు, మర్కు నగేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రామాయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ...తనపై నమ్మకం ఉంచి ఏకగ్రీవంగా తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సభ్యులకు అన్ని విధాలుగా తన వంతు ఎల్లప్పుడు సహకారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.ప్రెస్ క్లబ్ అభివృద్ధితో పాటు సమాజానికి ఉపయోగపడే విధంగా తన ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు.

## తన తల్లితో యూట్యూబ్ ఛానల్ విలేఖరి సహజీవనం చేస్తున్నాడని..కత్తితో పొడిచి హత్య



**రాజేంద్రనగర్,అక్టోబర్08(సూర్యరేఖ)**తల్లితో సహజీవనం చేస్తున్న వ్యక్తి ఆమెను వేధిస్తున్నాడని కుమారుడు దారుణంగా అతడిని హత్య చేసిన ఈ ఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం సాయంత్రం కలకలం రేగింది.ఈ సంఘటన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉప్పర్ పల్లి ఫోర్ట్ వ్యూకాలనీలో అపార్ట్ మెంట్ లో నివాసం ఉండే యాసిర్(28) యూట్యూబ్ ఛానల్ విలేకరిగా పనిచేస్తున్నాడు.అదే అపార్ట్ మెంట్ లో నివాసం ఉండే 40 సంవత్సరాల మహిళతో సహజీవనం చేస్తున్నాడు.తన భార్య మరో వ్యక్తితో సహజీవనం చేస్తుందని తెలుసుకున్న భర్త ఈ విషయమై భార్యతో తరచు గొడవ పడుతున్నాడు.మహిళ కుమారుడికి ఈ విషయం తెలిసింది.బుధవారం యాసిర్ తో ఉన్న తన తల్లిని చూసి కోపంతో యాసిర్ పై కత్తితో దాడి చేశాడు. దీంతో యాసిర్ కు తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు.రక్తపు మడుగులో పడి ఉన్న యాసీర్ ను చూసి స్థానికులు రాజేంద్రనగర్ పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో ఆధారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు పోలీసుల అదుపులో ఉన్నట్లు సమాచారం.

# ఎన్నికలలో రిటర్నింగ్ అధికారులు ముఖ్య భూమిక పోషించాలి






జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్

**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు ముఖ్యభూమిక పోషించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్/ఎన్నికల అధికారి సిక్తా పట్నాయక్ అన్నారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లోనివీసీ హాల్ లో రిటర్నింగ్ అధికారుల సమావేశం నిర్వహించి వారి బాధ్యతలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాలో13 జడ్పిటిసి,136 ఎంపీటీసీ స్థానాలకు గాను రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,అలాగే జిల్లాలోని 272 గ్రామ పంచాయతీలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వ హించడం జరుగుతుందని తెలిపారు.అయితే నామినేషన్ల ప్రక్రియను వీడియోగ్రఫీ తీయించాలని నామినేషన్ లో అభ్యర్థి సంతకాలు లేక పోతే,సరైన ధ్రువప త్రాలు జతచేయక పోతే రిటర్నింగ్ అధికారులు గుర్తించి సరిచేయాలని, వీలైనంత వరకు నామినేషన్ తిరస్కరణకు గురికాకుండా చూడాలని ఆర్వోలకు కలెక్టర్ సూచించారు. నామినేషన్ వేసేందుకు100 మీటర్ల దూరంలో కేవలం ఒకే వాహనం వచ్చేందుకు అనుమతి ఉంటుందని నామినేషన్ వేసే గదిలో ముగ్గురు కంటే ఎక్కువ మంది వెళ్లడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టం చేశారు. నామినేషన్ల పరిశీలన అప్పీలు ఉపసంహరణ గుర్తులకేటాయింప అభ్యర్థుల బీఫామ్ తదితర విషయాల గురించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ క్లుప్తంగా వివరించారు. ఎన్నికల నియమావళిలోని ప్రతిపేజీని ప్రతి అక్షరాన్ని చదువుకొని అనుమానాలను నివృత్తి చేసుకోవాలని ఆర్వోలకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్,అన్ని మండలాల ఆర్వోలు పాల్గొన్నారు.

# భార్యను హత్య చేసిన భర్త రిమాండ్,కు తరలింపు









డిఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో భర్త తన భార్యను కత్తితో పొడిచి,గొంతు కోసి హత్య చేసినందున నిందితుని బుధవారం రిమాండ్కు తరలించడం జరిగిందని డిఎస్పీ నల్లపు లింగయ్య పత్రిక సమావేశంలో నిందితుని వివరాలు వెల్లడించారు. కేసు వివరాలు మక్తల్ మండలంలోని సత్యవార్ గ్రామంలో ఈ నెల 03వతేదీన ఫిర్యాదురాలు సబ్బు తిప్పమ్మ అనే మహిళ తన కూతురు వినోద భర్త కృష్ణారెడ్డి,28 సం.లును తన అల్లుడైన కృష్ణారెడ్డి హత్య చేసిందని ఫిర్యాదును పోలీస్ స్టేషన్లో ఇవ్వడం జరిగింది.ఇట్టి ఫిర్యాదుపై మక్తల్ ఎస్సైభాగ్యలక్ష్మిరెడ్డి కేసు నమోదు చేయగా,జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్తర్వుల మేరకు,డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సీఐ రామ్ లాల్ కేసు దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. నిందితుడు కృష్ణారెడ్డి తండ్రి పెద్దారెడ్డి,వయసు 32 సంవత్సరాలు,వృత్తి ప్రైవేటు ఉద్యోగి,సైనిక్ పూరి మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదరాబాద్.10 సంవత్సరాల క్రితం మృతురాలతో వివాహం జరపగా వారికి ఒక కొడుకు లక్షిత్ రెడ్డి, వయస్సు 8సం.లు సంతానం. వారు పెళ్లయిన ఆరు నెలలవరకు బాగానే ఉన్నారు.కానీ తర్వాత కృష్ణారెడ్డికి ఉద్యోగం లేక మద్యానికి బానిసై తరచు భార్యను శారీరకంగా మానసికంగ హింసించే వాడు.ఇట్టి విషయాలను వినోద వారి తల్లిదండ్రులకు తెలుపగా అతనికి బాగుండాలని పలుమార్లు నచ్చ చెప్పారు.అయిన అతడు వారి మాటలు లెక్కచేయకుండా మద్యం తాగుతూ భార్యను వేధిస్తున్నాడు. అతనివేదింపులను చూడలేక పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టిన అతనీ తీరుమారలేదు.అంతేకాకుండా తన భార్యపై అనుమానం పెంచుకొని చిత్రహింసలకు గురి చేసేవాడు.ఇది గమనించిన మృతురాలి తల్లిదండ్రులు ఆమెను ఆమె కొడుకును పుట్టిల్లు అయినా సత్యవార్ గ్రామానికి తీసుకువచ్చారు. గ్రామంలో ఉంటూ కూలి పని చేసుకుని జీవనం సాగించేవారు.ఇదిలా ఉండగా కృష్ణారెడ్డి 10,15 రోజులకు ఒకసారి నెలలో రెండు మూడు సార్లు భార్య,కొడుకు వద్దకు వచ్చి వెళ్లేవాడు అప్పుడప్పుడు ఫోన్లో మాట్లాడేవాడు కానీ కొన్నిసార్లు ఫోన్ బిజీ రావడంతో అనుమానం పెంచుకొని ఆమె వద్దకు వెళ్లినప్పుడల్లా గొడవపడి ఆమెను కొట్టే వాడు.అలా ఆమెపై అనుమానం పెరిగి విసుగు చెంది ఆమెను ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని, రెండు మూడు సార్లు హత్య చేయడానికి పన్నాగం పన్నివిఫలమయ్యాడు ఎలాగైనా ఆమెను చంపాలని పథకం ప్రకారం కత్తిని హైదరాబాద్ డిమార్ట్ లో కొని తనతో పాటు స్కూటీలో పెట్టుకుని దసరా పండు గకు సత్యవార్ గ్రామానికి వచ్చాడు.ఆమెను చంపే నాలుగు రోజుల క్రితం ఆమెను పసుపుల దత్తాత్రేయ స్వామి గుడికిస్కూటీపై వెళ్తూ ఆమెను కొడుకును, బండిపై ఉంచి,అతను కిందకు దూకగ వారిద్దరు కింద పడి తీవ్రగాయాలు అయినాయి.ఈనెల మూడవ తేదీ పథకం ప్రకారం దసరా పండుగ సందర్భంగా అందరూ కుటుంబ సభ్యులతో కలిసి పొలం వద్ద భోజనాలకు వెళ్దామని చెప్పి,అక్కడ భోజనం చేశాక అందరూవారి బండ్లపై తిరిగి వెళుతుండగా కృష్ణారెడ్డి తన స్కూటీలో గాలి తక్కువగా ఉందని వారిని నమ్మించి తన కొడుకుని అత్తవారి వెంట పంపాడు. అందరూ వెళ్లి పోయాక మార్గమధ్యలో సత్యవార్ గ్రామ శివారులో తన బండి ఆపి వినోదతో ఫోన్లో ఎవరితో మాట్లాడుతున్నావని గొడవ పడి తనతో తెచ్చు కున్న కత్తిని తీసి ఆమెపై దాడి చేశాడు.అలా కత్తితో ఆమె కడుపులో మూడుసార్లు పొడవుగా ఆమె చేతులు అడ్డుగా పెడితే ఆమె చేతులపై కత్తితో పొడిచాడు,ఆమె కింద పడగా ఆమె గొంతు కోసి రక్తపు మడుగులో పడి ఉండడం చూసి వెంటనే అక్కడనుండి స్కూటీలో కత్తి దాచి పెట్టి అక్కడి నుండి పరారైనాడు.దర్యాప్తులో భాగంగా నిందితుడు కర్నూలు వెళుతున్నాడని నమ్మదగిన సమాచారం తో భూత్పూర్ ఎక్స్ రోడ్డు మహబూబ్ నగర్ లో నింది తుడిని స్కూటీతోపాటు పట్టుకొని పోలీస్ స్టేషన్ తీసుకు వచ్చి విచారించగా ఈ నేరం చేసినట్లు నింది తుడు ఒప్పుకున్నాడు,అతని నుండి హత్య చేయడానికి ఉపయోగిం చిన కత్తిని, స్కూటీని స్వాధీనం చేసుకుని నిందితుని రిమాండ్ కు తరలించడం జరిగిందని డిఎస్పి తెలిపారు. ఇంకా అతనిపై గతంలో రాయదుర్గం పోలీస్ స్టేషన్లో,పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో కుషాయి గూడ పోలీస్ స్టేషన్లో నిందితునిపై పలు కేసులు నమోదు అయ్యాయి,అతని నేర ప్రవృత్తికి అలవాటు పడి భార్యపై అనుమానంతో ఈ హత్య చేయడం జరిగిందని డి.ఎస్పి తెలిపారు.కేసు దర్యాప్తు చేదించడంలో బాగా పని చేసిన మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి,మాగ నూరు ఎస్సై అశోక్ బాబు,క్రైమ్ స్టాప్ అశోక్ నరేష్ శ్రీకాంత్,శశిధర్ గౌడ్,శ్రీహరిగౌడ్,లను డీఎస్పీ అభినందించి త్వరలో ఎస్పీ చేతుల మీదుగా రివార్డు ఇవ్వడం జరుగుతుందని డీఎస్పీ తెలిపారు.

## అశోక్ లేలాండ్ వ్యాన్ వెనుక నుండి ఢీ కొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలు

**కొల్చారం,అక్టోబర్ 08 (సూర్యరేఖ)** ముందు వెళు‌తున్న ఆటోను వెనుక నుండి అశోక్ లేలాండ్ వ్యాన్ వేగంగా వచ్చే ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలైన సంఘటన బుధవారం కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి శివారులోని హనుమాన్ బండల్ మూలమలుపు వద్ద జరిగింది.మండల కేంద్రమైన కొల్చారం గ్రామానికి చెందిన సెంట్రింగ్ మేస్త్రీలు ఫకీర్ రాజు,నింగోల లచ్చయ్య,టేక్మాల్ రాజు,చింతల బాలయ్య,లు మండలంలోని రాంపూర్ గ్రామంలో సెంట్రింగ్ పనులు పూర్తిచేసుకుని తిరిగి స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో నలుగురికి గాయాలయ్యాయి.108 సాయంతో చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# 108 ఉద్యోగులకు ఉచిత సేవలపై అవగాహన సదస్సు





ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ రవికుమార్.

**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)**నారాయణపేట జిల్లాలోని డీఎంహెచ్ ఓ కార్యాలయంలో వివిధ మండలాల కేంద్రాల్లో108,102,అమ్మఒడి అంబులెన్స్ లో పని చేసే పైలెట్లకు ఎమర్జెన్సీ టెక్నీషియన్ల జిల్లా ప్రజలకు అందుతున్న సేవలు గురించి,అత్యవసర సమయంలో ప్రజలు అంబు లెన్స్ కు కాల్ చేయంగానే తక్షణమే సంఘటన స్థలాలకు బయలు దేరాలని,అత్యవసర సమయంలో రోడ్డు ప్రమాద బాధితులకు, గర్భిణీ స్త్రీలకు,పాముకాటు వైద్య సహాయం కావాలన్న వారికి ప్రథమ చికిత్స చేస్తూ దగ్గర్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని సూచించారు. జిల్లా ప్రజలు ఉచిత 108 వాహనాలను వైద్య అత్యవసర సహాయం అవసరం ఉన్న102టోల్ ఫ్రీనెంబర్ కి ఫోన్ చేసి ఉచిత వాహనాలు వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపర్వైజర్ రాఘవేంద్ర 108 సిబ్బంది పాల్గొన్నారు

## రోడ్లపై దాన్యం ఆరబోస్తే చర్యలు తప్పవు..




**నిజాంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)**మండలంలోని రైతులు రోడ్లపై వరి ధాన్యం, మొక్కజొన్న తదితర పంట విత్తనాలను ఆరబోస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గతంలో రోడ్లపై ధాన్యం ఆరబోయడం వల్ల ప్రమాదం జరిగి ముగ్గురు ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్లపై ధాన్యం ఆరబోస్తే వారిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. రోడ్లపై ఎండబోసిన ధాన్యాన్ని రైతులు తీసివేసి సురక్షిత ప్రదేశంలో ఎండబెట్టుకొని పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. లేనిపక్షంలో వాటి మూలంగా ఏదైనా ప్రమాదం సంభవిస్తే రోడ్డుపై ధాన్యం ఎండబోసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ యువకుడు మృతి..



**నిజాంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)**రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. ఈ మేరకు స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన కథనం ప్రకారం నిజాంపేటకు చెందిన కొమ్మట ఎల్లం(25) కూలి పని కొరకు మేడ్చల్ లో పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. రోజు మాదిరిగానే పనికి వెళ్తున్న సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి నిజాంపేట పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించారు.

# తాతల ఆస్తి..అందరికీ వర్తిస్తుంది





**కొల్చారం,అక్టోబర్08(సూర్యరేఖ)**మెదక్ జిల్లా కొల్చారం మండలం చిన్నగనాపూర్ గ్రామ శివారులో గల చింతల గడ్డ వద్ద ఉన్న మా భూమి అని నాటు వేసిన విట్టడి నరేందర్ రెడ్డి, చింతల గడ్డ గల పొలం సర్వేనెంబర్ 443/ఈ 21 ఆయన ఒక్కన్నికి సంబంధించింది కాదన్నారు. విట్టడి కొండల్ రెడ్డి బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...గత 1985 సంవత్సరంలో మా తండ్రి ఎల్లారెడ్డి పొలాన్ని సాగు చేసి నాటు వేశాడని కొండల్ రెడ్డి తెలిపారు. మాకు లావాని పట్టాల భూములు ఇచ్చి వారు పట్టా భూములు తీసుకున్నారని ఆయన తెలిపారు. నాటు వేసిన పొలానికి కొందరు రెడ్డి గడ్డి మందు కొట్టి నాశనం చేశాడని నరేందర్ రెడ్డి చెప్పిన మాటలు అవాస్తవమని ఏదైనా సమస్య ఉంటే పెద్దల సమక్షంలో మాట్లాడుకుందామని చెప్పిన కూడా, ఆయన రాలేకపోతున్నారు. నరేందర్ రెడ్డి వాళ్ళ అన్న కిష్టారెడ్డి కుమారులు మహేందర్ రెడ్డి,శేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, లకు గ్రామ పెద్దల సంక్షేమలో లేదా పోలీస్ స్టేషన్లో మాట్లాడుకుందాం అని చెప్పిన కూడా వారు వినడం లేదని కొండల్ రెడ్డి తెలిపారు. నా కూతురు పెళ్లి కోసం చింతలగడ్డ వద్ద ఉన్న భూమిని అమ్ముకుందామంటే నన్ను నాన్న తిప్పలు పెట్టారని, ఇప్పుడు నేను అప్పుల పాయలు అయ్యానని కొండల్ రెడ్డి వాపోయారు. ఇప్పటికైనా గ్రామ పెద్దలు, అధికారులు చెప్పిన విధంగా వినడానికి సిద్ధంగా ఉన్నానని కొండల్ రెడ్డి తెలిపారు. వాస్తవానికి వారు ఎక్కడికి రాకపో యేసరికి వాళు వేసిన వారి పొలానికి గడ్డి మందు కొట్టిన మాట వాస్తవమని కొండల్ రెడ్డి తెలిపారు. చిన్న గ్రామానికి చెందిన ఇద్దరు గ్రామ పెద్దలు మాట్లాడుతూ...వాస్తవానికి మేము చిన్న ఉన్నప్పుడు కొండల్ రెడ్డి వాళ్ళ నాన్న ఎల్లారెడ్డి ఈ పొలాన్ని నాటు వేశాడని విలేకరుల సమక్షంలో తెలిపారు.

# గాంధీనగర్‌లో కరెంటు సమస్యల పరిష్కారానికి మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్





**బెల్లంపల్లి,అక్టోబర్ 08(సూర్యరేఖ)** బెల్లంపల్లి 13వ వార్డు గాంధీనగర్ ప్రాంతంలో కరెంటు సౌకర్యాల మెరుగుదల దిశగా మాజీ కౌన్సిలర్ బండి ప్రభాకర్ యాదవ్ మరోసారి ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చారు. ప్రాంతంలోని పలుచోట్ల కొత్త కరెంటు పోల్స్ అవసరం ఉన్న నేపథ్యంలో,ఆయన స్వయంగా ఎలక్ట్రిషన్ సిబ్బందిని వెంటబెట్టుకొని సర్వే నిర్వహించి ప్రపోజల్ సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగనవేణి నరేష్ బడికిల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. ప్రజల కోసం ఎప్పుడూ ముందుండి పనిచేసే ప్రజానాయకుడు బండి ప్రభాకర్ యాదవ్ మాత్రమేనని,స్థానికులు ప్రశంసిస్తున్నారు. ప్రజల సమస్య ఏదైనా దానికి పరిష్కారం చూపడమే తన ధ్యేయంగా తీసుకున్న నిజమైన సేవాభావి నాయకుడిగా ప్రజలు ఆయనను అభివర్ణిస్తున్నారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి యత్నాన్ని ఖండిస్తున్నాం

మిత్ర కృష్ణ

**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్ 08(సూర్యరేఖ)** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై దాడి యత్నాన్ని ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) ముక్తకంఠంతో ఖండించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మిత్ర కృష్ణ మాట్లాడుతూ...భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అంటూ నినదించారు. సీజేఐపైనే దాడికి యత్నిం చడం హేయమైన చర్యగా అభివర్ణించారు. దాడి యత్నం ఘటనపై జస్టిస్ గవాయ్ చూపిన సహనం,సంయమనం



ప్రశంసనీయమని మిత్రకృష్ణ కొనియాడారు.

## రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక..



**రామాయంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)**రామాయంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మద్దెల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా చిర్ర సత్యనారాయణ,కోశాధికారిగా కట్ట ప్రభాకర్,ప్రధాన కార్యదర్శిగా రాగి లింగం,సహాయ కార్యదర్శులుగా రామారపు యాదగిరి,కుస్టీ నారాయణను ఎన్నిక చేశారు. ముఖ్య సలహాదారులుగా పాతూరి రమేష్ గౌడ్,ఉడెం దేవరాజు,మర్కు నగేష్,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మద్దెల సత్యనారాయణ మాట్లాడుతూ...సభ్యులు నాపై ఉంచిన నమ్మకానికి హృదయపూర్వక ధన్యవాదాలు ప్రెస్ క్లబ్ అభివృద్ధికి, పాత్రికేయుల సంక్షేమానికి కృషి చేస్తాను. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ప్రెస్ క్లబ్ కొత్త బృందం ఎన్నికతో పాత్రికేయ వర్గాల్లో ఉత్సాహం నెలకొంది. కొత్తగా ఎన్నికైన కమిటీకి వివిధ సంఘాల నాయకులు,పాత్రికేయులు అభినందనలు తెలిపారు


## ఎంబీబీఎస్ ఉచిత విద్య కోర్సులో ప్రవేశం సాధించిన సహస్ర..



**మందమర్రి,అక్టోబర్ 08(సూర్యరేఖ)** మందమర్రి పట్టణంలోని పాలచెట్టు ప్రాంతానికి చెందిన ఆర్ఎంపీ తాటికొండ రవికుమార్ స్రవంతి దంపతుల కూతురు తాటికొండ సహస్ర 'ఎ' కేటగిరీలో ఎంబీబీఎస్ ఉచిత సీట్ సాధించి,సిద్దిపేట సురభి ఇన్స్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్స్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ ఉచిత వైద్య విద్య కోర్సులో ప్రవేశం పొందింది. బుధవారం కాళోజి నారాయణరావు వైద్య విశ్వ విద్యాలయంలో నిర్వహించిన కౌన్సిలింగ్ లో 4796 ర్యాంక్ సాధించి ఉచిత సీట్ సాధించింది. నీట్ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించి కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా ఉచిత వైద్య విద్యను అభ్యసించడానికి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఉచిత ఎంబిబిఎస్ సీట్ సాధించిన సహస్ర తండ్రి ఆర్ఎంపీ వైద్యునిగా సేవలందిస్తున్న తరుణంలో కూతురు ఎంబీబీఎస్ సీట్ సాధించడంతో పట్టణంలోని పలువురు ఆర్ఎంపీ లు సహస్రను అభినందించి వైద్యురాలిగా సేవలందించాలని వారు ఆకాంక్షించారు.

## అందరి దృష్టి హైకోర్టు తీర్పు పైనే..

**'స్థానిక' ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై నేడే జడ్జిమెంట్..**
**వేచి చూసే ధోరణిలో ప్రధాన పార్టీల నేతలు, ఆశావహులు**
**అనుకూలమా? ప్రతికూలమా? తేలాకే ఎన్నికల బరిలోకి**
**హైకోర్టు హామీ ఇచ్చేవరకు అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్..**




**కొల్చారం,అక్టోబర్08 (సూర్యరేఖ)** బిసి రిజర్వేషన్లపై హైకోర్టు నేడు మధ్యాహ్నం రెండు గంటల2.15 నిమిషాలకు వరకు వాయిదా వేసింది. అటు హైకోర్టు వాయిదా.? ఇటు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్ మొదలైంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం జెడ్పిటిసి ఆన్ రిజర్వుడ్ రావడంతో ఒకవైపు బీఆర్ఎస్ పార్టీ మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీల టెన్షన్ మొదలయ్యాయి. బీఆర్ఎస్ పార్టీలో నేను అంటే నేను జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తానని,వివిధ గ్రామాల ప్రజలతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన యువ నాయకులు, సీనియర్ నాయకులు ప్రజలతో ఇప్పుడిప్పుడే పరిచయాలు చేసుకుంటున్నారు. నాకు అవకాశం వస్తే తప్పకుండా జడ్పిటిసి అభ్యర్థిగా పోటీ చేస్తానని కొల్చారం మండలంలోని వివిధ గ్రామాల ప్రజలతో చెప్పుకుంటున్నారు.

# అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా సాంకేతిక వృత్తి విద్య

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి,అక్టోబర్08(సూర్యరేఖ)** ప్రభుత్వం అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా విద్యార్థులకు అధునాతన సాంకేతిక వృత్తి విద్యను అందిస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి మండల కేంద్రంలో గల అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు,పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక వృత్తి విద్య కోర్సులను సద్వినియోగం చేసుకొని అభ్యర్థులు స్వయం ఉపాధి పొందాలని తెలిపారు.నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఈ కేంద్రాలలో వృత్తి విద్య కోర్సులను అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 9వ తారీఖు నుండి చేపట్టనున్న నామినేషన్ల స్వీకరణ ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. మండల, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలను 2 విడతలలో నిర్వహించడం జరుగుతుందని,జిల్లాలో 16 జెడ్పిటిసి,129 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు





జరుగుతాయని తెలిపారు.ఈ నెల 9వ తారీఖు ఉదయం 10.30 గంటల నుండి11వ తారీఖు సాయంత్రం 5 గంటల వరకు మొదటి విడత ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని,12వ తేదీన నామినేషన్ల పరిశీలన చెల్లుబాటయే నామినేటెడ్ అభ్యర్థుల జాబితా,13వ తారీఖున అప్పీళ్ళ స్వీకరణ,14వ తేదీన అప్పీళ్ళ పరిష్కరణ 15వ తేదీన మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థిత్వం ఉపసంహరణ,3 గంటల తరువాత పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ 23వ తేదీన పోలింగ్,నవంబర్ 11వ తేదీన ఓట్ల లెక్కింపు జరుగుతాయని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో నిబంధనలను పాటించాలని, రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ఫారములు, రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రచార సంబంధించిన అనుమతులు నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సి.సి.కెమెరాలు, గోడ గడియారాలు,ఓటర్ల జాబితా నిర్వహణ సక్రమంగా ఉండాలని నామినేషన్ల సమయంలో వీడియోగ్రఫీ ఖచ్చితంగా ఉండాలని తెలిపారు. నామినేషన్ సమయంలో అభ్యర్థులు సమర్పించవలసిన అపిడవిట్లు,ధ్రువపత్రాలు,ఇతర ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. జిల్లాలో జరగనున్న ఎన్నికలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఎన్నికలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఐ.టి.ఐ. కళాశాల ప్రిన్సిపల్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిన్నారం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం







**జిన్నారం,కన్మనూరు,చిత్తనూరు, ఏ క్లాస్ పూర్,బుడ్డేగాని తాండ గ్రామాల నుండి తరలి వచ్చిన నాయకులు,కార్యకర్తలు**

**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలం జిన్నారం గ్రామంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య నాయకులు మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి ఎస్.రాజావర్ధన్ రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యకర్తలు అంతర్గత తమ అభిప్రాయాలు నాయకులతో చర్చించడం జరిగింది.అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలతో మాట్లాడుతూ... రాబోయే జెడ్పిటిసి ఎంపిటిసి స్థానిక ఎన్నికలలో తమ గ్రామాల బరిలో ఉన్న మన అభ్యర్థులను మెజార్టీతో గెలిపించుకోవా లని అవగాహన కల్పిస్తూ వారితో తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్వమండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి,ఆయా గ్రామాలకు సంబంధించిన మాజీ జెడ్పి టిసిలు ఎంపిటిసిలు మాజీ సర్పంచులు నాయకులు, కార్యకర్తలుఅధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషియోజన" కార్యక్రమం




**కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ,నీతి ఆయోగ్ వారి ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్..**



**నారాయణపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** ప్రధానమంత్రి ధన్-ధాన్య కృషి యోజనకు తెలంగాణ రాష్ట్రం నుంచి నారాయణపేట జిల్లా ఎంపిక అయిన సందర్భంగ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ ఈవీసీకి హాజరయ్యారు.ఈ వీసీలో కేంద్ర వ్యవసాయ,రైతు సంక్షేమశాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేది,'ప్రధాన మంత్రి ధన్‌ధాన్య కృషి యోజన'లక్ష్యాలను వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా..వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం పంట వైవి ధ్యీకరణ, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను అవలంభించడం నీటిపారు దల సౌకర్యాలను మెరుగు పరచడం దీర్ఘకాలిక స్వల్పకాలిక రుణలభ్య తను సులభతరం చేయడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న వ్యవసాయ అనుబంధ శాఖల కార్యక్రమాలన్నీ సమన్వయంతో నిర్వహణచేయ వలసి ఉంటుందని..అన్ని శాఖల సమన్వయం కోసం చేయవలసిన యాక్షన్ ప్లాన్,విధివిధానాల గురించి వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వ్యవసాయ మత్స్య,ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు దిశ నిర్దేశం చేస్తూ...పిఎండిడికేవై కార్యక్రమానికి మన జిల్లా ఎంపికై నందున అధికారులందరూ సమన్వయంతో పనిచేసి త్వరలో యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని జిల్లాను కార్యక్రమ కార్యాచరణలో అగ్రగా మిగానిలపాలని సూచించారు.ఈ వీసీలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి డిఆర్డీఓ మొగులప్ప సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వాల్మీకి బస్తీలో సీసీ రోడ్డు పనులకు కార్పోరేటర్ బోహిని దర్శన్ భూమి పూజ..



**నాంపల్లి,హైద్రాబాద్,అక్టోబర్08(సూర్యరేఖ)**భారతీయ జనతా పార్టీ యువ నాయకుడు,జియాగూడ డివిజన్ కార్పొరేటర్ బొహిని దర్శన్ జియాగూడ డివిజన్ లోని సంజయ్ నగర్ వాల్మీకి బస్తీ ప్రాంతంలో 22 లక్షల విలువ గల సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సంజయ్ నగర్ వాల్మీకి బస్తీ వాసులు భారీ సంఖ్యలో పాల్గొని కృతజ్ఞత పూర్వకంగా కార్పోరేటర్ బోహిని దర్శన్ ను శాలువాతో సత్కరించి,మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా దర్శన్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో చాలా ప్రాంతాలల్లో మురుగు నీరు పారుదల పైప్ లైన్ పనులు,తగు నీటి సరఫరా పైప్ లైన్ పనులు పూర్తి చేసి సీసీ రోడ్డు పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాలే ప్రధమ కర్తవ్యంగా భవిస్తూ డివిజన్ లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వారిలో ఒకరిగా మెలుగుతూ వారి సమస్యలు ఎప్పటికి అప్పుడు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో అమర్నాథ్ ప్రవీన్ భాగిడి కిషన్ లాల్ రాహుల్ సంజు బంతి శివాజీ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఎంపిడీవో ఆఫీస్ పరిశీలించిన కలెక్టర్



**బెల్లంపల్లి,అక్టోబర్08(సూర్యరేఖ)** ఈ నెల 9 నుంచి ప్రారంభమయ్యే రెండవ సార్వత్రిక పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం ఆయన బెల్లంపల్లిలోని ఎంసపిడీవో కార్యాలయాన్ని సందర్శించి ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. నామినేషన్ల స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లు,సిబ్బంది నియామకాలు,భద్రతా చర్యలు, ప్రచార అనుమతులు తదితర అంశాలను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, అప్రతిహతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నామినేషన్ స్వీకరణ నుంచి ఓటింగ్ దినం వరకు ఎలాంటి అంతరాయం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

## మూసిన దారిలోనే శవయాత్ర చేయాలి..



**మెదక్,అక్టోబర్08 (సూర్యరేఖ)**ఇంటికి వెళ్ళే దారికి అడ్డుపెట్టి దారిలేకుండా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాధితుడు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో మనస్తాపం చేసి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుని చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన హవేలీ ఘనపూర్ మండలం వాడిలో బుధవారం జరిగింది. మృతుడు ఆత్మహత్యకు ముందు రికార్డు చేసిన వాయిస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. వాడి గ్రామానికి చెందిన సుభాష్ రెడ్డి ఇంటికి వెళ్ళే దారి గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి, వినోద,రాజేష్ రెడ్డి,వారి సోదరులు మోహన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,సురేందర్ రెడ్డి,లు మూసి వేసి ఇబ్బందులు పెడుతున్నట్లు పలుమార్లు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీకి సైతం ఫిర్యాదు చేశాడు.కానీ సుభాష్ రెడ్డి సమస్య పరిష్కారం కాలేదు.దీనితో ఇంటికి వెళ్ళే దారి లేకపోవడం మూలంగా తీవ్రమనోవేదనకు గురైన బాధితుడు సుభాష్ రెడ్డి ఈ నెల 3న తమ ఫార్మ్టీ వద్ద ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. అంతకు ముందు వాయిస్ రికార్డు చేశాడు.అందులో విన్నపంగా చెప్పాడు.ఇంటికి అధికారులకు, గ్రామస్తులకు దారి మూసివేయడం మూలంగా తీవ్రఇబ్బందులు ఎదుర్కొన్నట్టు చెప్పాడు. ప్రధానంగా ఇంటికి దారి ఇవ్వకుండా జీవన్ రెడ్డి, అతడి భార్య వినోద,కుమారుడు రాజేష్ రెడ్డితో పాటు మోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి,సురేందర్ రెడ్డి ఇబ్బందులు పెట్టినట్లు పేర్కొన్నాడు.వీరి పెట్టిన ఇబ్బందుల వల్లే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపాడు.తాను చనిపోయిన తర్వాత దారి ఇవ్వాలని కోరాడు.అలాగే తన శవయాత్ర అదే దారి గుండా తీసుకువెళ్లాలని గ్రామస్తులను వేసుకున్నాడు.మృతుడు ఇచ్చిన వాయిస్ మెసేజ్ వైర అయ్యింది.నాలుగు రోజులుగా చికిత్స పొందుతూ ఆసుపత్రిలో బుధవారం తెల్లవారు జామున మృతి చెందినట్లు తెలిపారు.

# నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి మించి ఖర్చు చేయరాదు

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**




**నారాయణ పేట,అక్టోబర్08(సూర్యరేఖ)** స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి కంటే ఎక్కువ ఖర్చు చేయరాదని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు.రెండో సాదారణ ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ ఎంపీటీసీ సర్పంచి అభ్యర్థులఎన్నికల ఖర్చుపై వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిధులకు బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఎన్నికల కమిషనర్ నిర్దేశించిన వ్యయం ప్రకారమే ఆయా అభ్యర్థులు ఎన్నికల ఖర్చుచేయాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.అయితే ఎన్నికల్లో పోటీ చేసే జెడ్పీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 4 లక్షలు ఎంపీటీసీ అభ్యర్థి ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి రూ.1.50 లక్షలు,సర్పంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి రూ.2.50 లక్షలు(5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న పంచాయతీలో) అంతలోపు జనాభా ఉన్న పంచాయతీలలో లక్షా 50 వేలు మాత్రమే అని,దీనిని అనుసరించి ఆయా గ్రామ పంచాయతీలలో వార్డు అభ్యర్థుల ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితి 30 నుంచి50 వేలు ఉంటుందని ఆమె వెల్లడించారు.కాగా నామినేషన్ వేసిన రోజునుంచి ఓట్ల లెక్కింపు చివరి రోజు వరకు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు పరిగణలోకి వస్తుందన్నారు.ఎన్నికల వ్యయ గరిష్ట పరిమితికి మించి ఖర్చు చేసిన అభ్యర్థి ఒకవేళ గెలిచిన డిస్ క్వాలిఫై అవుతారని కలెక్టర్ స్పష్టం చేశారు.సమావేశంలో అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్నింటిపై అభ్యం తరాలు వ్యక్తం చేయగా,వాటిని నిబంధనల మేరకు పరిశీలించి స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కూడిన అధికారుల బృందంతగు నిర్ణయం తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# దోఖాబాజీ రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్..420 హామీలు

**మోసం చేస్తామంటే ఊరుకోబం..ఆ పార్టీకి వాత పెడతాం**

**కాంగ్రెస్ మోసాలను బాకీ కార్డ్ ఉద్యమంతో ప్రజలకు వివరిస్తాం..**

**ప్రస్తుత పాలకులకు బుద్ధి వచ్చేలా కార్యక్రమాలు..**

**బీసీ రిజర్వేషన్‌పై కాంగ్రెస్ డ్రామాలు..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి**









**రాజేంద్రనగర్,అక్టోబర్08(సూర్యరేఖ)** రాష్ట్రంలో దోఖాబాజీ రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గా కాంగ్రెస్ పార్టీ నిలుస్తున్నదని,ఆ పార్టీ కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా ఆచరణ సాధ్యం కాని 420 హామీలు గుప్పించిందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆరోపించారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ దుర్గానగర్ బస్తీలో రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో "బాకీ కార్డు ఉద్యమం" కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల హామీలిచ్చి ప్రజలను దగా చేసిందని, ఒక్కో కుటుంబానికి ఎంతెంత కాంగ్రెస్ పార్టీ బాకీ పడిందో తెలుపడమే తమ లక్ష్యమన్నారు.ఆ పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యంలేక బీసీ రిజర్వేషన్ల పేరిట డ్రామాలకు తెరలేపిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ చేసిన మోసాలపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని,పార్టీ నాయకులకు ఎన్నికల్లో నిలబడే ధైర్యం లేదన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అడ్డగోలు హామీలు ఇచ్చిందని కార్తీక్ రెడ్డి ధ్వజమెత్తారు.కేవలం ఎన్నికల్లో గెలవడమే లక్ష్యంగా ఆచరణ సాధ్యం కాని అనేక హామీలు గుప్పించిందని ఆరోపించారు.ఎన్నికలకు ముందు 420 హామీలు గుప్పించిన కాంగ్రెస్ పార్టీ..అధికారంలోకి వచ్చాక ఆరు హామీల జపం చేస్తోందని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా 420 హామీలు,6 గ్యారెంటీలు ఇచ్చిందని,వీటిపై బాకీ పేరిట కార్డులను ప్రదర్శించామన్నారు.ప్రజాపాలన అంటూ కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక పాలన చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిలదీస్తామని,ప్రజల పక్షాన పోరాటం చేస్తామని పేర్కొన్నారు.ప్రజలను మోసం చేస్తామంటే ఊరుకోబోమని ఆయన స్పష్టం చేశారు. అధికార పార్టీపై ఒత్తిడి తీసుకొస్తామని,ఆ పార్టీ మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు గుర్తు చేస్తామని వెల్లడించారు.కాంగ్రెస్ బాకీ కార్డులు ప్రజలందరికీ అర్థమయ్యే రీతిలో ప్రతి ఇంటింటికీ బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లి పంపిణీ చేయాలని కోరారు.వందల హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్.. కేవలం ఆరు గ్యారంటీల మాటే జపిస్తోందని విమర్శించారు. సమైక్య రాష్ట్రంలో జరుగని అభి వృద్ధి పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిందన్నారు. అదేవిధంగా గతంలో "మోసపోతే గోస పడతామని ఎన్నికలకు ముందు కేసీఆర్ పదే పదే చెప్పారని,అదే ఇవాళ నిజమైందని కార్తీక్ రెడ్డి అన్నారు.మొదటి కేబినేట్ సమావేశంలోనే కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు చట్టబద్ధత కల్పిస్తామని రాహుల్ గాంధీ అన్నారు కానీ ఇప్పటి వరకు 30కి పైగా కేబినెట్ సమావేశాలు జరిగినా ఆ ఊసే లేదని విమర్శించారు.బాండ్ పేపర్లు,ప్రామిసరీ నోట్లపై సంతకాలు పెట్టిన రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క నేడు మాట దాటవేస్తున్నారని మండిపడ్డారు. ఒకవేళ పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంధును కూడా బంద్ చేస్తారని హెచ్చరించారు.కాంగ్రెస్ అసమర్థ పాలనలో రైతులు నిరుద్యోగులు మహిళలు,వృద్ధులు..ఇలా అన్ని వర్గాల ప్రజల పరిస్థితి దయనీయంగా మారిందని కార్తీక్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎస్.వెంకటేష్, సీనియర్ నాయకులు డి.రమేష్ ముదిరాజ్,రాము యాదవ్ గుమ్మడి కుమార్, ముఖిత్ చందా మైసిరెడ్డి భూదేవి అరుణ రెడ్డి సరిత పద్మ భాగ్యమ్మ పుష్పమ్మ సుగుణమ్మ లావణ్య భగవాన్ దాస్ బాలరాజు యాదవ్ ఆర్. కుమార్ మహేందర్ ముదిరాజ్ ఉప్పల్ శీను సింహాద్రి రాములు భాస్కర్ సునీల్ బొంబాయి రవి లయన్ కార్తీక్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి,శివ ముదిరాజు కే.జగదీష్ గంజి రాజు శ్రీకాంత్ మహేష్ యాదవ్ శ్రీనాథ్ యాదవ్ రవీందర్ మహేష్, అశోక్ కుమార్ వెంకటరమణ భరత్ సంపత్ శేఖర్ మల్లేష్ రాజు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనానికి నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు..




**రామాయంపేట,అక్టోబర్ 08(సూర్యరేఖ)** ఇంటి బయట నిలిపిన ద్విచక్ర వాహనానికి అర్థరాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పంటించిన ఘటన చోటు చేసుకుంది.మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన వేల్పుల దీక్షిత్ అనే యువకుడి పల్సర్ బైక్ వాహనానికి అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పటించారు.అప్రమత్తమైన బాధితులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించగా వెంటనే స్పందించిన ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు ఆర్పివేశారు.సుమారు రూ.1.30 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ దుర్ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలియపరచారు.

## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసిన టిపిసిసి సభ్యులు సుప్రభాత రావు..



**రామయంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)**రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డులో బుధవారం టిపిసిసి సభ్యులు చౌదరి సుప్రభాత రావు,హౌసింగ్ ఏఈ హరిత ఆధ్వర్యంలో మున్సిపాలిటీకి చెందిన కోతి ప్రసన్న,పిట్టల స్వరూప,పిట్టల శోభ,రొయ్యల లక్ష్మి నలుగురికి సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా చౌదరి సుప్రభాత రావు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఇందిరమ్మ ఇండ్లకు మంజూరు పత్రాలు అందుకున్న లబ్ధిదారులు త్వరగా ఇండ్ల నిర్మాణాలు అందరు చేపట్టాలన్నారు.ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ హరిత,వార్డు అధికారులు శ్రీకాంత్,శరత్,తదితరులు పాల్గొన్నారు.

## పర్వతాపూర్ బ్రిడ్జిని పరిశీలించిన

[illegible]..

**రామాయంపేట,అక్టోబర్08(సూర్యరేఖ)** రామాయంపేట మండలం



పర్వతాపూర్ గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వరదల వల్ల తెగిపోయిన బ్రిడ్జిని వరదల వల్ల ఇసుక మేటలు వేసిన వరి పంట పోలాలను మండల తహసిల్దార్ రజనీకుమారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,కేంద్ర అధికారుల బృందం వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేయడం కోసం పరిశీలించారు.వారి వెంట మెదక్ ఆర్డీఓ రమాదేవి,తూప్రాన్ ఆర్డీఓ మరియు నోడల్ అధికారి జయ చంద్రారెడ్డి,మండల తహసిల్దార్ రజనీకుమారి, రూరల్ ఆర్ఐ గోపి,జిల్లా అధికార యంత్రాంగం, రైతులు గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్ పరిధిలోకి కేంద్ర, రాష్ట్ర సహకార బ్యాంకులు

రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు ఈ ఏడాది నవంబర్ 1 నుంచి అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి వస్తాయని భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) మంగళవారం వెల్లడించింది.దీంతో ఇంటిగ్రేటెడ్ అంబుడ్స్‌మన్ పథకం కిందకు కమర్షియల్ బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, రాష్ట్ర సహకార బ్యాంకులు, కేంద్ర సహకార బ్యాంకులు, షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు, రూ. 50 కోట్ల డిపాజిట్ పరిమాణం కలిగిన నాన్-షెడ్యూల్డ్ ప్రైమరీ (పట్టణ) సహకార బ్యాంకులు వస్తాయి.హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలు తప్ప అన్ని నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు (ఎన్‌బీఎఫ్‌సీలు) ఈ పథకంలో చేరతాయి. వారు కస్టమర్ల నుంచి డిపాజిట్లు స్వీకరించేందుకు, కస్టమర్ ఇంటర్‌ఫేస్‌కు అర్హత పొందుతాయి. క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు కూడా అంబుడ్స్‌మన్ కిందకు వస్తాయి. వీటిని అంబుడ్స్‌మన్ పథకం పరిధిలోకి తీసుకురావడం ద్వారా వినియోగదారులకు ఎక్కువ రక్షణ లభిస్తుంది. దీనికి ముందు, అనేక సహకార బ్యాంకులు ఆర్‌బీఐ ఫిర్యాదుల పథకం కిందకు చేరలేదు. కొన్ని సంస్థలు పాక్షికంగా మాత్రమే కవర్ అయ్యాయి. తాజా మార్పుతో ఎక్కువ మంది కస్టమర్‌లు తమ బ్యాంకు నుంచి ఏవైనా లోపాలు, సేవలు లభించకపోతే పరిష్కారం, పరిహారం కోరే అవకాశాన్ని పొందుతారు. తద్వారా బ్యాంకులు మరింత జవాబుదారీని కలిగి ఉంటాయి.

# ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండా





**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**


**రాజేంద్రనగర్,అక్టోబర్08(సూర్యరేఖ)** మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శాంతినగర్,వాసవి కాలనీలో ఇటీవల కురిసిన ఆకాల వర్షానికి ఇళ్లలో వరద నీరు చేరడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి జీహెచ్ఎంసీ జలమండలి అధికారులతో కలిసి బస్తీలో పర్యటించారు.దీంతో పాటు భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైపులైన్ కోసం కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లైన్ వ్యవస్థ పూర్తిసాయి మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలన్నారు. నీటిని హైడ్రా సిబ్బంది,మాన్ సూన్ సిబ్బందికి మళ్లించే విధంగా పలు సూచనలు చేశారు.అదే విధంగా అవసరమైతే హైడ్రా సిబ్బందితో వేగవంతంగా వర్షపు నీటిని తొలగించే విధంగా పనులను వేగవంతం చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు.ఇంకా డివిజన్ పరిధిలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొని వస్తే అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించడానికి ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉంటారని కార్పొరేటర్ బస్తీవాసులకు హామీ ఇచ్చారు.ఇంకా ఏవైనా సమస్యలు ఉంటే వాటి



పరిష్కారానికి చొరవ చూపడం జరుగుతుందన్నారు.ఈ మేరకు అందరికీ అందుబాటులో ఉంటానని వివరించారు.ఈ కార్యక్రమంలో మన్మోహన్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,రఘు మహమ్మద్ షకీల్ మజర్ అడికే శివ,హనుమంత్ రెడ్డి,జీహెచ్ఎంసీ ఏఈ నరసింహ మూర్తి హరీష్ ఎస్ఎఫ్ఏ జగన్ బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలి





**ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి,ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్,అక్టోబర్08(సూర్యరేఖ)** యువత స్వయం ఉపాధిపై దృష్టి సారించి నలుగురికి ఉపాధిని కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్ పూర్ గ్రామంలో డీఎస్‌డీ కేఫ్ అండ్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత స్వయం ఉపాధిపై దృష్టి పెట్టాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ఇలాంటి స్వయం ఉపాధి వ్యాపారాలను ఆశ్రయించాలన్నారు. స్వయం ఉపాధి రంగంలో ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యేక పథకాలు,రాయితీ స్కీంలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యాభ్యాసం పూర్తికాగానే యువత సృజనాత్మకంగా ఆలోచిస్తూ నూతన వ్యాపార అవకాశాలపై దృష్టి సారించాలన్నారు.

# అభాగ్యులకు అండగా ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు

**నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ..**

**మందమర్రి,అక్టోబర్08(సూర్యరేఖ)** అభాగ్యులకు ఆపన్న హస్తం అందించి అండగా ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు.పట్టణంలోని యాపల్ ప్రాంతంలో నివాసముండే నిరుపేద కుటుంబానికి ఆటో కార్మిక సేవా సమితి సభ్యులు అండగా నిలిచి బుధవారం నిత్యవసర సరుకులు అందించి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు.యాపల్ ప్రాంతానికి చెందిన మారేపల్లి నాగరాజుకు బార్య ఇద్దరు కూతుర్లు కాగా,గత 7 నెలల క్రిందట నాగరాజు గుండెపోటుతో మరణించగా కూతుర్లు ఇద్దరు చిన్న వారే కావడంతో ఆ కుటుంబం జీవనోపాధి కోల్పోయింది.పట్టణానికి చెందిన బియ్యాల ప్రవీణ్ కుమార్ -శ్రావణి దంపతుల కూతురు పుట్టిన రోజును పురస్కరించుకొని నాగరాజు కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు ఆటో కార్మిక సేవా సమితి ద్వారా అందజేశారు.ఇదిలా ఉండగా నాణ్యతతో కూడిన నిత్యావసర సరుకులు అందించిన దాతలను,ఆటో కార్మిక సమితి సభ్యుల సేవాదృకృథం హర్శించదగ్గ విషయమని పలువురు



అభినందించారు.దాతలు ముందుకు వస్తే పేదలకు మరిన్ని సేవలు అందిస్తామని నేరెళ్ళ వెంకటేష్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో కార్మిక సేవ సమితి చైర్మన్ నేరెళ్ళ వెంకటేష్,వైస్ చైర్మన్ ఏదుల పురం రాజు,డైరెక్టర్ సముద్రాల శ్రీనివాస్,ఆకుల శ్రీనివాస్,నందిపాటి రవి,పిట్టల రవీందర్, దుర్గాప్రసాద్,డొనేటర్ నేరేటి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడం ఖాయం

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి.**

**వనపర్తి :** ఎన్నికల నగారా మోగించిన నిరంజనుడు.బాకీ కార్డుల పంపిణీకి ప్రజల అనూహ్య స్పందన.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనీ బొందపెట్టడం ఖాయం.వెల్లువలా తరలివచ్చిన బి.ఆర్.ఎస్ శ్రేణులు.మాజీ మంత్రి సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి ఎన్నికల నగారా మోగించి పాటగడ్డ(20వ వార్డ్)నందు అలవికాని, ఆచరణ సాధ్యం కాని,అమలు కానీ హామీలు ఇచ్చి బకాయిపడ్డ రూపాయలు ఎన్నో బాకీ కార్డు ద్వారా ఇంటింటికి పంపిణీ చేశారు. బాకీ కార్డులు అందుకున్న మహిళలు, నిరుద్యోగులు,వృద్ధులు అనూహ్యంగా స్పందిస్తూ స్వయంగా కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు వివరిస్తూ వారికి బుద్ధి చెబుతామని కె.సి.ఆర్ కి అండగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ,మహాలక్ష్మి ద్వారా మహిళకు 50000,రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా బరోసా,విద్యార్థినులకు స్కూటీలు,వృద్ధుల ఫించన్ల ద్వారా 44000,వికలాంగుల ఫించన్ల ద్వారా 44000,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు రైతు భరోసా వంటి పథకాలకు కాంగ్రెస్ పార్టీ బకాయి పడ్డదని ప్రజలకు వివరిస్తూ ఎన్నికల్లో వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. దేశచరిత్రలో ఇంతగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అని దుయ్యబట్టారు. ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ నిరసన వ్యక్తం చేయడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమములో బి.ఆర్.ఎస్ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాము తనిఖీ

**భద్రత ఏర్పాట్లు,సిసి కెమెరాల పనితీరులను పరిశీలించిన కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల :** జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం దరూర్ క్యాంప్ లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును తనిఖీ చేశారు.ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్,ఎన్నికల విభాగం పర్యవేక్షకులు కలెక్టర్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు..

## భారత ప్రధాన న్యాయమూర్తిపై దాడి చేసిన వ్యక్తిని ఉరితీయాలి

**కోరుట్ల లో అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా**

**కోరుట్ల :** భారతదేశ సుప్రీంకోర్టు ప్రధాన ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గావాయి పైన దాడి చేసిన లాయర్ ను ఉరితీయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఆ సంఘాల ఆధ్వర్యంలో సంఘ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు కుల వివక్ష కొనసాగుతుంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతటి పెద్ద హోదాలో ఉన్న దళిత ఉన్నంత వ్యక్తులకు ఎక్కడో ప్రాంతంలో అవమానం జరుగుతుందని అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పైన దాడి జరగడం దేశంలో జరుగుతున్న పరిణామాలకు నిదర్శనం అన్నారు. దేశంలోని మనువాదులు దళితులను అనుగదొక్కాలని కోణంలోని ఆలోచిస్తున్నారని ఆరోపించారు. రాజకీయంగా ఇతర రంగాలలో ఉన్న వారిని అవమానించడం కొనసాగుతున్నాయని అన్నారు. దళితులను అవమానిస్తే యావజ్జీవ కారాగారా శిక్షణ, ఉరిశిక్ష అమలు అయ్యే విధంగా చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన మూర్ఖుడైన న్యాయవాదిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉయ్యాల నరసయ్య, బలిజ రాజారెడ్డి, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ఉయ్యాల శోభన్, పసుల కృష్ణ ప్రసాద్, ఇంద్రాల హరీష్, పొట్ట లక్ష్మణ్, సామల దశరథం, గురు మంతుల సత్తయ్య, సామల వేణుగోపాల్, కంద్లే మైకల్, మైస అనంతరావు,చిట్యాల లచ్చయ్య, దామ శ్రావణ్, మైస నవీన్, కల్లూరి దేవయ్య, ఐలాపూర్ లక్ష్మణ్, దామ ఆనంద్, గంగాధర్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల దగ్గరికే లాకర్లు.. ఆరమ్ నుంచి కొత్త సర్వీస్.

**హైదరాబాద్ :** ప్రైవేటు సేఫ్ డిపాజిట్ లాకర్ల సంస్థ ఆరమ్ హైదరాబాద్లో ప్రవేశించింది. 24 గంటలూ అందుబాటులో ఉండే టెక్ ఎనేబుల్డ్ బ్యాంకు లాకర్ సేవలను సత్వ మాగ్నస్, అపర్ణ సరోవర్ గ్రాండ్ గేటెడ్ కమ్యూనిటీల్లో అందిస్తోంది. స్విస్ తరహా భద్రత, 24 గంటల్లో ఎప్పుడైనా యాక్సెస్ చేసుకోగల సౌకర్యంతో ఖరీదైన ఇండ్లకు ఈ సదుపాయాన్ని అందిస్తున్నామని ఆరమ్ ప్రకటించింది. 2026 నాటికి 50 ప్రీమియం కమ్యూనిటీల్లో 10వేల లాకర్లను అమర్చుతామని తెలిపింది. ఇది వరకే బెంగళూరు, విశాఖపట్నంలో వేలాది లాకర్లను అమర్చామని ప్రకటించింది. ప్రతి లాకర్కు రూ. కోటి వరకు బీమా ఉంటుంది. విలువైన వస్తువులు తీసుకోవడానికి ప్రైవేటు లాంజ్కు వెళ్లవచ్చు. యాప్ ఆధారిత యాక్సెస్ ఉంటుందని ఆరమ్ సీఈఓ విజయ్ అరిశెట్టి తెలిపారు. ఈ ఏడాది చివరకు ఐదు వేల లాకర్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. లాకర్లకు అద్దె రూ.25 వేల వరకు ఉంటుందని చెప్పారు.

## స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా స్థానిక ఎన్నికలు నిర్వహించాలి




**సిద్దిపేట :** జిల్లాలో స్వేచ్ఛగా నిష్పాక్షికంగాఎన్నికల ప్రవర్తనా నియమావళికి భంగం కలగకుండా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు బుధవారం జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ విజయ్ కుమార్ లు ఎసిఎల్బి, ఎసి రెవెన్యూ లతో కలిసి ఐడి ఓసి సమావేశ మందిరంలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, సిబ్బంది విధులు తదితర అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా ఎంపిటిసి, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలు జరిగేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని. జిల్లాలో వనరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని, సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి, ఇబ్బందులను గుర్తించి వాటిని నిర్దేశించిన ఫార్మెట్ లలో నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి అనుగుణంగా టిమ్ లను ఏర్పాటు చేయడం జరిగిదని, వారు క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో పెట్టుకుని, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఎక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ఎస్ఎచ్ఓ, తహసీల్దార్, ఎంపీడీఓ, గ్రామ స్థాయి అధికారులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులతో మండల, గ్రామ స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి పకడ్బంది నివేదికలు సిద్ధం చేయాలని, మరియు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. క్రిటికల్, సెన్సిటివ్ మరియు హైపర్ సెన్సిటివ్, పోలింగ్ కేంద్రాల్లో సిబ్బంది కొరత లేకుండా ముందుగానే సమీక్షించుకోవాలని, పోలింగ్ రోజు పోలింగ్ సామాగ్రి తరలింపు మరియు పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్, మైక్రో అబ్జర్వర్లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేయడంతో పాటు, స్ట్రాంగ్ రూమ్ లను సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎసిఎల్బి గరిమా అగ్రవాల్, ఎసి రెవెన్యూ అబ్దుల్ హమీద్, ఏసీపీలు, ఆర్డీఓలు, సీఈఓ, డిఆర్డిఓ, డీపీఓ మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు..




## 'మాస్ జాతర' పాటపై నెటిజన్ల ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన రవితేజ!

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న మోస్ట్ అవైయిటెడ్ చిత్రం 'మాస్ జాతర'. ఈ సినిమా పలు కారణాల వల్ల విడుదల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో ఆయన అభిమానులు తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఈక్రమంలోనే.. రవితేజ 'మాస్ జాతర' ఫుల్ ఎంటర్‌టైన్ చేసేందుకు అక్టోబర్ 31న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో చిత్రబృందం ఫుల్ బిజీ బిజీగా గడుపుతున్నారు. వరుస ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్నారు. తాజాగా, రవితేజ, శ్రీలీల భాను భోగవరపు సుమతో చిట్ చాట్‌లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా.. గత కొద్ది రోజులుగా 'మాస్ జాతర' సాంగ్‌పై ట్రోల్స్ చేస్తున్న నెటిజన్లకు రవితేజ కౌంటర్ ఇచ్చాడు. అసలు విషయంలోకి వెళితే.. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన ఓలే ఓలే సాంగ్ బాగానే మార్కులు కొట్టేసి యూట్యూబ్‌లో ట్రెండింగ్ అయింది. ఇది ఎంతగా పాపులర్ అయ్యిందో.. అంతే స్థాయిలో విమర్శలు, ట్రోల్స్ కూడా ఎదుర్కొంది. ఇందులో "నీ అమ్మ, నీ అయ్యా, నీ అక్క, నీ చెల్లి గుంట నీ ఒళ్లో కొచ్చి పంట, సిగ్గు లేదు, షేరము లేదు, లాగు లేదు" అనే పదాలు వివాదాస్పదమయ్యాయి. చాలామంది అసభ్యంగా ఉందంటూ ట్రోల్స్ చేస్తున్నారు. జానపద స్టైల్ పేరుతో పాటలను పాడు చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ క్రమంలోనే రవితేజ ఈ విషయంపై స్పందిస్తూ.. "పాటలోని కొన్ని లైన్స్ మాత్రమే విని కొందరు విమర్శలు చేస్తున్నారు. కానీ ఆ పాట అర్థం తెలియాలంటే సినిమా చూస్తేనే అర్థమవుతుంది. కాబట్టి ట్రోల్స్ చేయడం కరెక్ట్ కాదు.. మొత్తం వినండి. ఈ పాటను కథ డిమాండ్‌ను బట్టి పెట్టారు. కొన్నిటిపై బోల్డ్ మూవీలు అనే ముద్ర వేస్తారు. అలాంటి వాటితో ఎవరికీ ఇబ్బంది రాదు. కానీ వారికి నా సినిమాతో మాత్రమే సమస్య వచ్చింది. మా గ్రామాల్లో స్థానికంగా జరిగే ఉత్సవాల్లో కొంతమంది చిన్న చిన్న కథలు పాటలుగా చెబుతుంటారు. వాళ్లు తిట్టకున్నట్లు అనిపిస్తుంది. వాస్తవానికి వాళ్లు చాలా ప్రేమగా మాట్లాడుకుంటారు." అని చెప్పుకొచ్చారు. కాగా, 'మాస్ జాతర' మూవీ శ్రీలీల, రవితేజ కాంబోలో రాబోతున్న రెండో ప్రాజెక్ట్ కావడంతో ప్రేక్షకుల్లో అంచనాలున్నాయి. భాను భోగవరపు దర్శకత్వంలో రాబోతుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, శ్రీకర స్టూడియోస్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ నిర్మిస్తున్నారు.

## ఇది నాకు పెద్ద సవాలుగా మారింది..




మలయాళ యంగ్ హీరోయిన్ కళ్యాణి ప్రియదర్శన్ 'హలో' సినిమాతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ తర్వాత తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో పలు చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుని ఇండస్ట్రీలో రాణిస్తోంది. ఇక ఇటీవల లోకా: చాప్టర్ 1' సినిమాతో అమ్మడు రేంజ్ ఒక్కసారిగా మారిపోయింది. ఈ మూవీ ఆగస్టులో ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్‌గా నిలిచింది. అంతేకాకుండా 'లోకా:చాప్టర్1' మూవీతో కళ్యాణి సూపర్ హీరోగా మారిన మొదటి బ్యూటీగా రికార్డు క్రియేట్ చేసింది. భారీ కలెక్షన్లు రాబట్టి.. బాక్సాఫీసును షేక్ చేస్తోంది. ఇప్పటికీ థియేటర్స్‌లో సక్సెస్ ఫుల్‌గా సాగుతోంది. ఈ నేపథ్యంలో.. తాజాగా, కళ్యాణి ప్రియదర్శన్ ఓ కొత్త సినిమాను ప్రటిస్తూ ఓ పోస్ట్ పెట్టింది. 'జీని' తమిళ చిత్రంతో రాబోతుంది. ఇక ఇందులోంచి ఫస్ట్ సింగిల్ 'అబ్ది.. అబ్ది' సాంగ్ షేర్ చేస్తూ.. "నటిగా నేను ఎప్పుడూ చేయని పనులు చేయడానికి నన్ను నేను సిద్ధం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. ఇది నాకు సవాలుగా మారింది. ఈ పాట అలాంటి క్షణాలలో ఒకటి. మా దర్శకుడు భువనేష్ దాని గురించి నాకు చెప్పినప్పుడు, అతను ఇంత మంచి వాణిజ్య సంగీత భాగాన్ని 'జీని' కథలో నిజమైన, ముఖ్యమైన భాగంగా ఎంత చక్కగా తీర్చిదిద్దాడో చూసి నేను ఆశ్చర్యపోయాను. మీరందరూ దానిని సినిమాలో చూసే వరకు నేను వేచి ఉండలేను. దాని వెనుక ఉన్న కారణాలు చాలా శక్తివంతమైనవి. ఈ సినిమా కోసం నేను చాలా కష్టపడి పనిచేశాను. కొత్తగా ప్రయత్నించాను. మీ అందరికీ ఇది నచ్చుతుందని నేను నిజంగా ఆశిస్తున్నాను" అని రాసుకొచ్చింది. అలాగే రెడ్ కలర్ డ్రెస్ ధరించి నడుము, చూపిస్తూ కుర్రకారుకు హీట్ పుట్టిస్తోంది.

## కార్తీ 'వా వాతియార్' రిలీజ్ డేట్ ఫిక్స్..

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య తమ్ముడిగా ఇండస్ట్రీకి వచ్చిన కార్తీ ఎన్నో హిట్స్ తన ఖాతాలో వేసుకున్నారు. గత ఏడాది 'సత్యం సుందరం'తో ప్రేక్షకులను మెప్పించారు. ప్రజెంట్ వరుస సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. తన నటనతో ప్రేక్షకుల కట్టిపడేసిన కార్తీ 'వా వాతియార్' మూవీతో రాబోతున్నారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కృతి శెట్టి హీరోయిన్‌గా నటిస్తోంది. స్టూడియో గ్రీన్ బ్యానర్‌పై కెఇ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. ఇక ఇందులో కార్తీ పోలీస్ ఆఫీసర్‌గా నటిస్తుండటం విశేషం. ఇప్పటికే ఖాకి, సర్దార్ వంటి చిత్రాల్లో పోలీస్‌గా నటించిన ఆయన మూడో సారి అదే గెటప్‌లో కనిపించనున్నాడు. ఈ సినిమాలో సత్యరాజ్, రాజ్ కిరణ్, జిఎం సుందర్, కీలక పాత్రలో కనిపించబోతున్నారు. ఇప్పటికే 'వా వాతియార్' నుంచి విడుదలైన అప్డేట్స్ ప్రేక్షకుల్లో మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. ఇక ఈ మూవీ పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తోంది. దీంతో కార్తీ ఫ్యాన్స్ తీవ్ర నిరాశ చెందుతున్నారు. ఎప్పుడెప్పుడు థియేటర్స్‌లోకి వస్తుందా? అని ఎదురుచూస్తున్నారు. ఈనేపథ్యంలో.. తాజాగా, మూవీ మేకర్స్ 'వా వాతియార్' రిలీజ్ తేదీని ప్రకటిస్తూ అధికారిక ప్రకటన చేశారు. ఈ సినిమా డిసెంబర్ 5న థియేటర్స్‌లోకి రాబోతున్నట్లు తెలుపుతూ.. కార్తీ ఓ తాడు పట్టుకుని నిల్చొన్న పోస్టర్‌ను షేర్ చేశారు. ఇక పోస్టర్‌నంతా ఎరుపు రంగుతో డిజైన చేయడం గమనార్హం. ఈ పోస్ట్‌కు "ది స్వాగ్ మాస్టర్ డేట్ లాక్ చేసుకున్నాడు. డిసెంబర్ 5న 'వా వాతియార్' థియేటర్స్‌లో బ్లాస్ట్ చేయనుంది" అనే క్యాప్షన్ జత చేశారు. దీంతో ఈ విషయం తెలుసుకున్న కార్తీ అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు.





## కాంతారకు అక్కడ షాకే..



గత గురువారం ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైంది కాంతార: చాప్టర్-1 సినిమా. రిలీజ్ ముంగిట అడ్వాన్స్ బుకింగ్స్ ఆశించినంత జోరుగా లేకపోయినా.. విడుదల రోజు అద్భుత స్పందనే వచ్చింది చిత్రానికి. తొలి రోజే రూ.90 కోట్ల దాకా గ్రాస్ కొల్లగొట్టింది సినిమా. వీకెండ్లోనే వసూళ్లు రూ.300 కోట్లను దాటిపోయాయి. వారాంతం అయ్యాక వసూళ్లు డ్రాప్ అయినప్పటికీ.. అది ఆందోళన కలిగించే స్థాయిలో అయితే లేదు. కన్నడ, తెలుగు, తమిళంలో సినిమాకు మంచి స్పందనే వస్తోంది. దేశవ్యాప్తంగా కాంతార ప్రీక్వెల్ మంచి ఊపులోనే సాగుతోంది. ఈ వీకెండ్లో పెద్ద రిలీజ్‌లేమీ లేవు కాబట్టి.. కాంతార: చాప్టర్-1 ఇండియన్ బాక్సాఫీస్‌లో లీడర్‌గా కొనసాగడం ఖాయం. కన్నడలో, హిందీలో సినిమాకు లాంగ్ రన్ ఉంటుందనే సంకేతాలు కనిపిస్తున్నాయి. తెలుగులో కూడా దీపావళి సినిమాలు వచ్చే వరకు కాంతారకు ఢోకా లేనట్లే. మొత్తంగా ఇండియాలో అన్ని ఏరియాల బయ్యర్లకు మంచి లాభాలు రావడం ఖాయంగా కనిపిస్తోంది. కానీ ఓవర్సీస్‌లో మాత్రం కాంతార: చాప్టర్-1కు బాక్సాఫీస్ దగ్గర షాక్ తప్పేలా లేదు. ముఖ్యంగా యుఎస్‌లో ఈ సినిమా బయ్యర్‌కు నష్టాలు అనివార్యంగా కనిపిస్తున్నాయి. ఈ సినిమా ఓవర్సీస్ రైట్స్ కోసం ఏకంగా 50 కోట్ల దాకా పెట్టుబడి పెట్టేశారు. కాంతార ప్రీక్వెల్ కావడంతో జనం ఎగబడి చూస్తారనే ధీమాతో భారీ పెట్టుబడి పెట్టారు. కానీ ఈ చిత్రం ప్రిమియర్స్ నుంచే ఆశించిన వసూళ్లు రాబట్టలేదు. వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు 2.7 మిలియన్ డాలర్లకు పరిమితం అయ్యాయి. రెండో వీకెండ్ కూడా మంచి వసూళ్లే వస్తాయని అంచనా వేస్తున్నప్పటికీ.. అవి సరిపోవు. ఫుల్ రన్లో వసూళ్లు 4-5 మిలియన్ డాలర్ల మధ్య ఉండొచ్చని అంచనా వేస్తున్నారు.

## విక్రమ్ కొడుకు కామెంట్లపై దుమారం



కోలీవుడ్లో అరంగేట్రానికి ముందే మంచి హైప్ తెచ్చుకున్నప్పటికీ.. తొలి సినిమా విషయంలో తీవ్ర గందరగోళం నెలకొనడంతో బాగా ఇబ్బంది పడ్డ నటుడు ధ్రువ్ విక్రమ్. లెజెండరీ నటుడు విక్రమ్ తనయుడైన ఈ కుర్రాడిని అర్జున్ రెడ్డి రీమేక్ వర్మతో లాంచ్ చేయాలనుకున్నారు. కానీ సీనియర్ దర్శకుడు బాల తీసిన ఆ సినిమాపై తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆ చిత్రాన్ని ట్రాష్‌లో పడేశారు.మళ్లీ ఆదిత్య వర్మ పేరుతో అదే సినిమాను అర్జున్ రెడ్డి అసిస్టెండ్ డైరెక్టర్ గిరీశయ్యతో రీమేక్ చేయిస్తే.. అది ఓ మోస్తరు ఫలితాన్నందుకుంది. ధ్రువ్ నటనకు పాజిటివ్ ఫీడ్ బ్యాకే వచ్చింది. తర్వాత తన తండ్రి విక్రమ్‌తో కలిసి మహాన్ మూవీ చేశాడు. ఆ సినిమాలో ధ్రువ్ పాత్రకు, నటనకు మంచి పేరే వచ్చింది. కట్ చేస్తే తర్వాత చాలా గ్యాప్ తీసుకుని ఇప్పుడు బైసన్ అనే సినిమాతో రాబోతున్నాడు. పరియేరుం పెరుమాల్, కర్ణన్, మామన్నన్, వాళై లాంటి గొప్ప సినిమాలు తీసిన మారి సెల్వరాజ్.. ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేశాడు. ఈ సినిమా ప్రోమోలు గొప్పగా అనిపించాయి. ఐతే దీపావళి కానుకగా ఈ నెల 17న బైసన్ విడుదల కానున్న నేపథ్యంలో ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ ఈవెంట్లో ధ్రువ్ చేసిన కామెంట్స్ వివాదాస్పదం అయ్యాయి. తన తొలి రెండు చిత్రాలను ప్రేక్షకులు చూడకపోయినా. పర్వాలేదని.. కానీ బైసన్ మాత్రం కచ్చితంగా చూడాలని.. సినిమాల్లోకి ఇదే తన అసలైన ఎంట్రీ అని భావిస్తున్నానని ధ్రువ్ పేర్కొన్నాడు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,